


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 07-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 257 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఉద్యోగ సృష్టికర్తలుగా దేశ యువత

### వ్యవసాయం తదితర రంగాల్లోనూ స్టార్టప్‌లు
### ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: నేటితరం యువత ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారని, వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపడుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దేశవ్యాప్తంగా యువ వ్యాపారవేత్తలను ఉద్దేశించి ప్రధాని మోదీ నేడు మాట్లాడారు. స్టార్టప్‌లు పెద్ద పెద్ద నగరాలకే పరిమితం కాదని, దేశమంతటా విస్తరిస్తున్నాయని అన్నారు. చిన్న చిన్న పట్టణాలు, గ్రామాల్లోనూ నేడు స్టార్టప్ కంపెనీలు ప్రారంభమవుతున్నాయని మోదీ చెప్పారు. వ్యాపారానికి అవసరమైన నిధులు, చేయగలమన్న ధైర్యం, ప్రజలతో మమేకమయ్యే తీరు స్టార్టప్‌లలో రాణించేందుకు దోహదపడుతాయని తెలిపారు. మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా కూడా స్టార్టప్‌లకు ముఖ్య మేనన్నారు. ఒకప్పుడు స్టార్టప్ కంపెనీలు అంటే డిజిటల్, టెక్నాలజీకి సంబంధించినవే ఉండేవి. కానీ ఇప్పుడు అది మారుతోంది. వ్యవసాయం దగ్గర్నుంచి అన్ని రంగాల్లోనూ స్టార్టప్‌లు వస్తున్నాయి. యువత వ్యాపారాల్లోకి వచ్చేందుకు ప్రభుత్వం అని విధాలా సాయం చేస్తోంది. నిబంధనలను కూడా సరళించి స్టార్టప్‌లకు నిధులు అందిస్తున్నాం. నేటి పెద్ద పెద్ద కంపెనీలు అన్నీ ఒకప్పుడు స్టార్టప్‌లే. అందుకే నేను కోరుతున్నది ఒకటే.. భారత ప్రజలు ఎప్పుడూ సృజనాత్మకంగా ఉండాలి అని మోదీ అన్నారు. ఇందుకోసం ఫండ్ ఆఫ్ ఫండ్స్ కింద రూ.10 వేల కోట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు.

### వర్షపు చినుకులలోనూ
## వెల్లువెత్తిన ప్రజాభిమానం



నిడదవోలు : ప్రజాసమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రతిపక్షనేత, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతోంది. 182వ రోజు పాదయాత్రను ఆయన బుధవారం తణుకు శివారు నుంచి ప్రారంభించారు. వర్షం నిరంతరాయంగా కురుస్తున్నా లెక్కచేయ కుండా వైఎస్ జగన్ పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ప్రజలు సైతం వర్షంలో తడుస్తూనే జననేతను కలవడానికి భారీగా తరలి వస్తున్నారు. గ్రామాలను దాటడానికి గంటల కొలదీ సమయం పడుతుండటంతో వైఎస్ జగన్ భోజన విరామాన్ని తీసుకోకుండా పాదయాత్రను కొనసాగిస్తున్నారు.

**ఆటో నడిపిన వైఎస్ జగన్..**

పాదయాత్ర ఉండ్రాజవరంలోకి ప్రవేశించగానే వైఎస్ జగన్‌ను అక్కడి ఆటో కార్మికులు కలిసి వారి సమస్యలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఖాకీ చొక్కా ధరించి ఆటో నడిపారు. దీంతో ఆటో కార్మికుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు ఏడాదికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని వైఎస్ జగన్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

ఈ హామీ పట్ల ఆటోకార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడే ఓ చిన్నారికి వైఎస్ జగన్ అక్షరాభ్యాసం చేయించారు.

**జననేతను కలిసిన పొగాకు రైతులు**

కామాయపాలెంలో వైఎస్ జగన్‌ను పొగాకు రైతులు మద్దతు ధర లేదని ఆవేదన చెందారు. తమ నివాసాలు కూల్చి రోడ్డును పడేశారని పైడిపర్రు నిర్వాసిత మహిళలు జననేత దృష్టికి తీసుకొచ్చారు. చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తణుకు చేనేత కార్మికులు వైఎస్ జగన్‌ను విన్నవించుకున్నారు. నూలుపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యల పట్ల వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారు.

## అంబరాన్నంటిన మంత్రి మల్లాడి పుట్టిన రోజు వేడుకలు



వార్త 8 లో..

### టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రులకు
## అమ్రపాలి హెచ్చరిక!

వరంగల్: విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయాల్లోని ఇతర పుస్తకాలనూ చదవడం అలవాటు చేసుకోవాలని వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలి సూచించారు. న్యూశాయంపేట ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి ఆమె బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యమివ్వాలని

తరువాయి 2లో



## కొలువుదీరిన కుమారస్వామి మంత్రివర్గం

- కాంగ్రెస్‌కు హోంశాఖ
- జేడీఎస్‌కు ఆర్థిక శాఖ

బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి కుమారస్వామి నేతృత్వంలోని మంత్రివర్గం కొలువుదీరింది. రాష్ట్రంలో కాంగ్రెస్, జేడీఎస్ కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. జేడీఎస్ నేత కుమారస్వామి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి రెండు వారాలు గడిచిన అనంతరం మంత్రి పదవుల కేటాయింపుపై స్పష్టత రావడంతో మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్ వజుభాయి వాలా రాజ్‌భవన్‌లో కొత్త మంత్రులతో ప్రమాణం చేయించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యనేత, సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన డీకే. శివకుమార్‌కు నీటిపారుదల, వైద్య విద్య మంత్రిత్వ శాఖలు అప్పగించారు. కాంగ్రెస్ నుంచి 14 మంది, జేడీఎస్ నుంచి ఏడుగురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. హోం శాఖ కాంగ్రెస్‌కు అప్పగించగా,

తరువాయి 2లో

## ఉత్తరాంధ్రకు పిడుగుల హెచ్చరిక..

### ప్రజలలో అప్రమత్తత అవసరం - సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి
### వాతావరణ కేంద్రం హెచ్చరిక

అమరావతి: ఉత్తరాంధ్ర జిల్లాలకు విపత్తుల నిర్వహణ శాఖ పిడుగుల హెచ్చరికలు జారీ చేసింది. విశాఖ, విజయనగరం జిల్లాల్లో పిడుగులు పడొచ్చని తెలిపింది. విశాఖ జిల్లా పద్మనాభం, అనందపురం, భీమునిపట్నం, కొత్తవలసలో పిడుగులు పడనున్నాయన్నారు.

అలాగే విజయనగరం జిల్లా జామి మండల పరిసరాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని తలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వీలైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.




### రాజీనామాలపై
## పునరాలోచన లేదు

- లోక్‌సభ స్పీకర్‌కు తేల్చిచెప్పిన వైకాపా ఎంపీలు
- ధ్రువీకరణ లేఖలు కోరిన స్పీకర్



దిల్లీ: తమ రాజీనామాలపై పునరాలోచన లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు స్పష్టం చేశారు. వైకాపా ఎంపీలు మేకపాటి రాజమోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, వరప్రసాదరావు, అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి ఈరోజు స్పీకర్‌ను కలిశారు. తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని మరోసారి కోరారు.

అనంతరం వైకాపా ఎంపీలు మీడియాతో మాట్లాడుతూ.. తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరినట్లు చెప్పారు. రాజీనామాలపై స్పీకర్ తమ అభిప్రాయం అడగ్గా.. దీనిపై పునరాలోచించుకునేది లేదని, రాజీనామాలను వెంటనే ఆమోదించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై స్పీకర్

తరువాయి 2లో

## సీబీఐ ఎదుట చిదంబరం



ఢిల్లీ : కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం బుధవారం సీబీఐ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో చిదంబరంను ప్రశ్నించేందుకు సీబీఐ ఆయన్ను విచారణకు హాజరుకావాల్సిందిగా పేర్కొంది. చిదంబరం ఈరోజు ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయానికి చిదంబరం వచ్చారు. చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఐఎన్ఎక్స్ మీడియాలో విదేశీ

తరువాయి 2లో

## 10 రోజుల్లో రైతు రుణాలు మాఫీ

### రైతుర్యాలీలో రాహుల్



మాండసార్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది రోజుల్లో రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. 'మీ (రైతులు) మీద కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుని తీరుతాం' అని పేర్కొన్నారు. మధ్య ప్రదేశ్‌లోని మాండసార్‌లో

తరువాయి 2లో



# పార్టీ నిర్మాణానికి బూత్ స్థాయే కీలకం

## బూత్ ఏజెంట్లు ఎలక్షన్‌పై అవగాహన కలిగి ఉండాలి

## బూత్ కమిటీల్లో 37వ వార్డుది మొదటి స్థానం

## ఉత్తర నియోజకర్గ బూత్ కమిటీల ఇన్‌ఛార్జి ఉరుకూటి అప్పారావు



విశాఖ సిటీ : క్షేత్ర స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణానికి బూత్ స్థాయి నాయకత్వమే కీలకమని ఉత్తర నియోజకర్గ బూత్ కమీటీల ఇన్‌చార్జి ఉరుకూటి అప్పారావు అన్నారు. గ్రేటర్ విశాఖలో అన్ని నియోజకవర్గాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందలో భాగంగ 37వ వార్డు బూత్ కమిటీల ఇన్‌ఛార్జిగా ఉరుకూటి అప్పారావును పార్టీ అధిష్టానం నియమించింది. 37వ వార్డు వైకాపా అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు) అనూరాధ దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తలు సత్తి రామకృష్ణారెడ్డి, ఉషాకిరణ్ హాజరైనారు. అనంతరం బూత్ కమిటీల నుద్దేశించి వారు మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రతీ ఒక్కరినీ గుర్తించే విధంగా ఉండాలన్నారు.

ఎన్నికల సమయంలో నకిలీ ఓటర్లను గుర్తించే విధంగా పూర్తి సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన బూత్ కమిటీలలో 37వ వార్డు మొదటి స్థానంలో ఉందని, ఇందుకు సహకరించిన బొడ్డేటి నాగు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాగు మాట్లాడుతూ 7వ వార్డులో ఉన్న ప్రతీ పోలింగ్ బూత్‌కూ సరైన ఏజెంట్లను నియమించామనీ, ప్రతీ రోజూ వారితో సమావేశమౌతున్నామని తెలియజేశారు. వార్డులో రోజుకో ప్రాంతంలో పర్యటిస్తూ వార్డు సమస్యలు తెలుసుకుంటున్నామని, ఈ సమస్యలు పరిష్కారమయ్యే దిశగా నగర అధ్యక్షుల వారికి తెలియజేస్తున్నామని తెలియజేశారు. మనందరం సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేసి మన యువ నాయకుడు జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నదే మనందరి ధ్యేయమని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వార్డు బి.సి. సెల్ అద్యక్షుడు కాండ్రేగుల శివ అప్పారావు, మహిళాధ్యక్షురాలు పద్మ, నాయకులు పొలమరశెట్టి గోపి, గెలాక్సీ శ్రీను, అప్పారావు, శ్రీను మరియు అధిక సంఖ్యలో బూత్ కమీటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎంపీల రాజీనామాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు

### మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు



విజయనగరం : వైసీపీ ఎంపీల రాజీనామాల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని విజయనగరం పార్లమెంటు సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు అన్నారు. వైకాపా ఎం.పిలు జూన్4వ తేదీ ముందే రాజీనామాలను ఆమోదింప జేసుకుని వుంటే చిత్తశుద్ధి తెలిసేదన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు వైసీపీ ఎంపీలు తమ రాజీనామాలను ఆమోదింపజేసుకున్నా ఉప ఎన్నికలు రావని, వైసీపీ రాజీనామాలంతా ఒక డ్రామా అన్నారు. కర్నాటక ఎంపీలు రాజీనామా చేస్తే వెంటనే ఆమోదించారని అదే ఏప్రిల్ 6న వైసీపీ ఎంపీలు రాజీనామా చేస్తే స్పీకర్ ఇప్పటి వరకు ఎందుకు ఆమోదించలేదని ప్రశ్నించారు. ప్రజల్లోకి వెళ్లి పోరాటం చేస్తామన్న వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో కేంద్రాన్ని నిలదీసే అవకాశాన్ని కోల్పోయారన్నారు. ఎన్టీ రామారావు పిలుపు ఇచ్చిన వెంటనే 105 మంది రాజీనామా చేశారని, అరగంటలో వారికి ఆమెదం వచ్చిందని, మర్నాడు వారి నివాస గృహాలు కూడా ఖాళీ చేశారన్నారు. ఇప్పుడు వైకాపాకి కేంద్రాన్ని ప్రశ్నించే ధైర్యం లేనందువల్లే రాజీనామాలు చేసారన్నారు. లాలూచీ రాజకీయాలకు పాల్పడేవారికి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. రాజకీయాల పట్ల పవన్‌కళ్యాణ్ మరింత అవగాహన, నిబద్ధత పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

నేటితరం నాయకులు ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే ఎయిర్ ఏసియా సీఈఓల మధ్య జరిగిన ఫోన్ సంభాషణతో తనకు ఏమిటి సంబంధమని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత, శాసన మండలి సభ్యులు ద్వారపూడి జగదీష్, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎంరాజు పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు, గ్రంధాల సంస్థ చైర్మన్ బొద్దుల నర్సింగరావు, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధ్, తెలుగు యువత అధ్యక్షుడు కర్రోతు వెంకట నర్సింగరావు, వాజీ ఛానల్ ఎండి జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకర వాతవరణంలో ప్లే ఎన్ లెర్న్ స్కూల్ ప్రారంభం


మాధవధార : గ్రేటర్ విశాఖ 39వ వార్డులో ఆహ్లాదకర వాతావరణంలో ప్లే ఎన్ లెర్న్ (ఎన్ ఇన్నోవేటివ్ ప్రీ స్కూల్)ను జివిఎంసి మాధవధార పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాల చైర్మన్ సనపల బంగార్రాజు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడుతూ బుడిబుడి నడకల చిన్నారులకు ఏనిమేషన్స్, టచ్ స్క్రీన్, ప్రత్యేక ఆడియో విజవల్ సిస్టమ్స్ ద్వారా పాఠాలు, ఆట పాటలతో, కేరింతలు మధ్య చిన్నారులకు బంధుత్వం, ప్రేమతత్వం అలవాటు చేయాలని తద్వారా తల్లిదండ్రులు, తాత , అమ్మమ్మ, నాయనమ్మలతో స్నేహభావాన్ని కలిగి ఉండాలని, తల్లిదండ్రులను ప్రేమించాలనే భావనతోనే పాఠాలను బోధించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాధవ యువజన సమాజం ప్రెసిడెంట్ బగాది శ్రీరామమూర్తి, ప్లే ఎన్ లెర్న్ డైరెక్టర్ బి. ప్రసాద్, ప్రిన్సిపాల్ బి. లావణ్య, వార్డు వైకాపా మహిళాధ్యక్షురాలు పప్పల సునీత,



పప్పల వరాహ నరసింహం (పోలీస్ బయ్యా), బాబి (డిఫెన్స్ సర్వీసెస్),



## పేద ప్రజల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం



భీమునిపట్నం : పేదప్రజల సంక్షేమం కోసమే టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, ఉపాధిశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జె.ఎస్. వి ప్రసాద్ అన్నారు. నవనిర్మాణ దీక్షలో భాగంగా మండలం లోని చేపలుప్పాడ గ్రామంలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పేదప్రజల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. అనంతరం ఆ గ్రామ మహిళలకు రూ.7.50 లక్షల స్త్రీ నిధి. సామాజిక పెట్టుబడి నిధి చెక్కును పంపిణీ చేశారు.అనంతరం వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణానికి దివీస్ ఫార్మా కంపెనీ ఒకొక్కరికి రూ.3వేల చొప్పున మొత్తం రూ.87 వేలను అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి ,యరబాల కృష్ణవేణి, ఎమ్పీడీవో కె.హరిప్రసాదరావు, జడ్పీటీసీ సరగడ అప్పారావు, సర్పంచ్ మైలపిల్లి నల్లమ్మ,ఎమ్పీటీసీ కారి నల్లమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమునిపట్నం జోనల్ ఏరియాలో నవనిర్మాణ దీక్ష లో బాగం లోఈ రోజు భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు ఆద్వర్యం లో ఎగువపేట కమ్యూనిటి హల్ , మరియు తోట వీధి కళ్యాణ మండపం లలో నవనిర్మాణ దీక్ష కార్యక్రమం లో కొత్తగా విడుదల చేసిన సామా జిక బద్రత పింఛన్లు అందచేసారు. ఇందులో జోనల్ కార్యాలయం సిబ్బంది వివిధ శాఖల అధికారులు , భీమిలి డివిజన్ టి.డి.పి పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజు,కార్యదర్శి జి.నరేంద్ర, పి.యోగి, ఎం.సంజీవ్ గిడుతూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా సాగిన శోభాయాత్ర

విజయనగరం : మహారాజా సంస్కృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ స్వప్నహైందవి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. కళాశాల నుండి బయలుదేరి విద్యార్థులు కోట, మూడులాంతర్ల జంక్షన్ మీదుగా పైడితల్లి అమ్మవారి దేవాలయం వరకు సాగి అమ్మవారి దర్శనం అనంతరం తిరగి కళాశాలకు చేరుకుంది.

మొదటి పేజీ తరువాయి

## టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్రపాలి హెచ్చరిక్!

సూచించారు. ప్రభుత్వ బడులను ప్రయివేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ అమ్రపాలి, వినయ్‌భాస్కర్ అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం అమ్రపాలి మాట్లాడుతూ.. రెండు వారాల్లో జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులందరికీ ఓ పరీక్ష పెడతామని, దాంట్లో ఏ విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నారో చూసి గుర్తిస్తామన్నారు. పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి నెలా ఒక రోజులో తప్పనిసరిగా పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌ను కలవాలన్నారు. ఎవరైతే రెండు నెలలు రారో వాళ్లకు రేషన్, పింఛను కోత విధిస్తామని హెచ్చరించారు.

## రాజీనామాలపై పునరాలోచన లేదు

స్పందిస్తూ రాజీనామాలను ధ్రువీకరిస్తూ మరోసారి లేఖ ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. ధ్రువీకరణ లేఖలు ఇచ్చిన వెంటనే స్పీకర్ తమ రాజీనామాలను ఆమోదిస్తారని వారు వెల్లడించారు. ప్రత్యేక హోదా కోసం చివరి వరకు పోరాడేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఎంపీలు అన్నారు. రాజీనామాలు ఆమోదం పొందాక ప్రజల్లోకి వెళ్లి తమ పోరాటంపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజాక్షేత్రంలో తెలుగుదేశం ప్రభుత్వ వైఖరిని ఎండగడతామన్నారు. ప్రత్యేక హోదా సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ను కోరినట్లు తెలిపారు.

## కొలువుదీరిన కుమారస్వామి మంత్రివర్గం

ఆర్థిక శాఖ జేడీఎస్‌కు దక్కింది. బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యే మహేశ్‌కు మంత్రి వర్గంలో చోటు లభించింది. ఉత్తరప్రదేశ్ వెలుపల మంత్రి పదవి దక్కిన తొలి బీఎస్పీ ఎమ్మెల్యే ఈయనే. కేజీపీ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యేకు కూడా మంత్రి పదవి దక్కింది.

కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి పదవులు దక్కిన వారు.. డీకే శివకుమార్, ఆర్ వీ దేశ్‌పాండే, హెచ్‌కే పాటిల్, శమనూరు శివశంకరప్ప, కేజే జార్జ్, కృష్ణ బైర్ గౌడ, రాజశేఖర్ పాటిల్, ప్రియాంక ఖర్గే, శివానంద్ పాటిల్, యూటీ ఖడార్, జమైర్ అహ్మద్ ఖాన్, పుట్టరంగ శెట్టి, శివశంకర రెడ్డి, జయమాల. జేడీఎస్ పార్టీ నుంచి మంత్రి పదవులు దక్కిన వారు.. హెచ్‌డీ రేవన్న, జీటీ దేవెగౌడ, బండప్ప కశంపుర్, సీఎస్ పుట్టరాజు, వెంకటరావ్ నాదగౌడ, హెచ్‌కే కుమారస్వామి, ఎస్ఏ ఆర్ఏ మహేశ్.

మే 23న కుమార స్వామి ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన జీ.పరమేశ్వర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. నిబంధనల ప్రకారం కర్ణాటకలో మంత్రుల సంఖ్య 34కు మించరాదు. దీంతో కాంగ్రెస్, జేడీఎస్‌లు మంత్రి పదవులను 2:1 నిష్పత్తిలో పంచుకున్నారు. దీని ప్రకారం కాంగ్రెస్‌కు 22, జేడీఎస్‌కు ముఖ్యమంత్రి పదవి సహా 12 మంత్రి పదవులకు కేటాయించారు. మొదటి దశ మంత్రి వర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ నుంచి 14 మందికి, జేడీఎస్ నుంచి ఏడుగురికి మంత్రి పదవులు లభించాయి.

## సీబీఐ ఎదుట చిదంబరం

పెట్టుబడులకు ఇచ్చిన అనుమతులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కేసులో చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం, ఐఎన్ఎక్స్ మీడియా మాజీ అధినేతలు పీటర్ ముఖర్జియా, ఆయన భార్య ఇంద్రాణి ముఖర్జియా కూడా విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించే మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్నందుకు గాను ఇదివరకే చిదంబరంను ఈడీ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అయితే జులై 10 వరకూ ఈ కేసులో ఆయన్ను అరెస్టు చేయొద్దని ప్రత్యేక న్యాయస్థానం ఊరటనిచ్చింది.

ఈ కేసులో గత ఏడాది మే 15న సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సీబీఐ కార్తి చిదంబరంను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి చిదంబరాన్ని జులై 3 వరకు అరెస్ట్ చేయొద్దని ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక రక్షణ కల్పించింది. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులోనూ చిదంబరం ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో కూడా ఆయనను జులై 10 వరకు అరెస్ట్ చేయొద్దని ఢిల్లీ పాటియాలా కోర్టు తీర్పు చెప్పింది. ఈ రెండు కేసుల్లోనూ సీబీఐ ఎప్పుడు పిలిస్తే అప్పుడు చిదంబరం విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది.

## 10 రోజుల్లో రైతు రుణాలు మాఫీ

రైతులపై కాల్పులు జరిగి ఏడాది అయిన సందర్భంలో మాండసౌర్‌లో బుధవారం జరిగిన రైతు ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలోని శివరాజ్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. 'మోడీ కావచ్చు, శివరాజ్ ప్రభుత్వం, లేదా బీజేపీ ప్రభుత్వం ఏదైనా కావచ్చు. బడా పారిశ్రామికవేత్తలకే వారు బాసటగా నిలుస్తారు. రైతులకు ఒక్క పైసా కూడా విదల్చరు' అని ఎద్దేవా చేశారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.70,000 కోట్ల రైతు రుణాలు మాఫీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

రైతులపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం కాల్పులు జరిపి వారిని పొట్టనపెట్టుకుందని, దేశవ్యాప్తంగా రైతులు తమ హక్కుల కోసం నిలదీస్తూ నిస్సహాయ పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రైతు సభకు హాజరైన రైతు కుటుంబాలే అందుకు సాక్షమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి రాగానే రైతులు నేరుగా పొలాల నుంచే తమ ఉత్పత్తులు అమ్ముకునేందుకు దగ్గర్లోనే ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మళ్లీ తాను మధ్యప్రదేశ్ వచ్చేసరికి 'మేడ్ ఇన్ మాండసౌర్'ని చూడాలని అనుకుంటున్నానని, ఇందుకు కమల్‌నాథ్, జ్యోతిరాదిత్య సింధియా పూర్తి సహకారం అందిస్తారని చెప్పారు. తాను శుష్క వాగ్దానాలు చేసే రకం కాదని మోదీకి రాహుల్ చరకలు వేశారు. 'రెండు కోట్ల మంది యువకులకు ఉద్యోగాలిస్తామని మోదీ వాగ్దానం చేసారు. మీ బ్యాంక్ అకౌంట్లలో రూ.15 లక్షలు వేస్తామని గొప్పగా చెప్పారు. నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మోదీ నుంచి కనీసం ఒక్క రూపాయైనా మీలో ఎవరికైనా అందిందా?' అని రాహుల్ ప్రశ్నించారు.

మోదీ రిక్తహస్తాలు చూపారు

మోదీని తాను ఒక్కసారి మాత్రమే కలిసానని రాహుల్ తెలిపారు. అదికూడా రైతు సమస్యల మీదే తాను మోదీని కలిసానని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని తాను కోరినప్పటికీ ఆయన మౌనంగానే ఉండిపోయారని రాహుల్ తెలిపారు.

## కర్నాటక సీఎంకు రజినీకాంత్ లేఖ

చెన్నై: కాలా విడుదలయ్యే సినిమా థియేటర్ల వద్ద భద్రతను పటిష్టం చేయాలని తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. సినిమాను విడుదల చేసేందుకు ముందుకు వస్తున్న థియేటర్స్‌కు భద్రత అవసరమని కుమాస్వామికి రజినీకాంత్ కన్నడ భాషలో లేఖ రాశారు. భద్రత కల్పించాలన్న కోర్టు ఉత్తర్వులను ఆయన గుర్తు చేశారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead

స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ

| | |
|---|---|
| 01. Tender Notice No. | : Short.T.N.No.16/2018-19/ EE-I(Works)/DB, Dt.06-06-2018 |
| 02. Number of works | : 1 Work |
| 03. Value of Works | : Rs.7.75 Lakhs |
| 04. Date and time for Downloading Starting | : 06-06-2018 @ 10.00 PM |
| 05. Last date and time for Downloading | : 11-06-2018 @ 04.30 PM |
| 06. Last date and time for Bid Submission | : 11-06-2018 @ 05.00 PM |
| 07. Tender Opening date and time | : 11-06-2018 @ 05.30 PM |

The interested parties can obtain the copy of the tender notice in all working hours and days from the Executive Engineer-I Section.
The bidders may also participate in the tenders by downloading the tender schedules from Corporation website www.apeprocurement.gov.in

E.E-I(W)

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం – స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం


## వైకాపా విజయానికి అందరూ కృషి చేయాలి

విజయనగరం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి, జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతీ కార్యకర్త తమశక్తి వంచన లేకుండా కృషి చేయాలని యువజన నాయకులు జి.ఈశ్వర్‌కౌశిక్ అన్నారు. బుధవారం పట్టణంలోని 16వ వార్డులో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోడసింగి ఈశ్వరరావు, పొంతపల్లి గోపీ ఆధ్వర్యంలో 17వ వార్డులో రాష్ట్రబిసి సెల్ ప్రధాన కార్యదర్శి బొద్దాన అప్పారావుల ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎస్.బంగారునాయుడు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు అల్లు చాణక్యతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని వర్గాల వారిని మోసం చేసిన చంద్రబాబుకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం చెప్పాలన్నారు. ప్రత్యేక హెూదా విషయంలో నాలుగేళ్లు బిజెపితో చెలిమిచేసి ఏమీచేయలేక ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత, జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ప్యాకేజీ ముద్దు అన్న చంద్రబాబు హెూదా విషయంలో యుటర్న్ తీసుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నాయకులు పొట్నూరు కేశవ, కరణం రమేష్, చిన్నిరవి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### కనక మహాలక్ష్మి అమ్మవారి

## హుండీ ఆదాయం లెక్కింపు



విశాఖపట్నంః ఉత్తరాంధ్ర ఇలవేల్పు, స్థానిక బురుజుపేటలో వెలసిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు 35 రోజులకు గాను జరిగినదని ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.జె. మాధవి పేర్కొన్నారు. 35 రోజులకు వచ్చిన ఆదాయం కింది విధముగా యున్నది. నగదు రూ. 20,98,759 రూపాయలు, బంగారం లెక్కించగా 000-109-100 గ్రాములుగాను, వెండి 000-675-000 గ్రాములుగాను. విదేశీ ద్రవ్యం యుఎస్ఎ 118 పౌండ్లు, న్యూజిలాండ్ 5 పౌండ్లు, యునైటెడ్ అమిరేట్స్ సెంట్రల్ బ్యాంక్ 100 దిరామ్స్, ఆడీ అరేబియన్ మోనిటరీ ఏజెన్సీ 50 రియల్స్ సెంట్రల్ బ్యాంక్ కువైట్ నాలుగున్నర నెంబర్లు, ఆరు నెంబర్ల పావు దీనార్లుగాను లెక్కించారు. పై హుండీ లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారిణి ఎస్.జె. మాధవి, ధర్మకర్తల మండలి చైర్మన్ డబ్ల్యూ. భాస్కరరావు, ధర్మకర్తలు సిహెచ్. దుర్గా ప్రసాద్, ఎం. శ్రీధర్, ఇన్‌స్పెక్టర్ దేవాదాయ శాఖ, విశాఖపట్నం, ఆలయ సహాయ నిర్వహణాధికారి వి. రాంబాబు, పి. రామారావు, ఎస్. సూర్యకుమారి, పి. రామారావు, పర్యవేక్షకులు రాజు, శ్రీహరి భావనారాయణ, మేనేజర్ ఆంధ్రా బ్యాంక్ కొత్తరోడ్, విశాఖపట్నం, శ్రీవారి సేవ, గోపాలపట్నం సభ్యులు మరియు ఆల. సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసెట్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని వీసీ సందర్శన

### వసతుల కల్పనపై సంతృప్తి





ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏయులో పీజీ కోర్సుల్లో, సమీకృత కోర్సుల్లోప్రవేశాలకు నిర్వహిస్తున్న ఆసెట్, ఆఈట్ ప్రవేశాల సర్టిఫికేట్ల పరిశీలన కేంద్రాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు బుధవారం ఉదయం సందర్శించారు. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించడానికి అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంపట్ల వీసీ సంతోషం వ్యక్తం చేశారు. కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రశాతంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించడానికి ఆన్‌లైన్ విధానాన్ని సైతం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రం వెలుపల విద్యార్థుల సందేహాలకు వీసీ నాగేశ్వర రావు స్వయంగా సమాధానమిచ్చారు.

**వృక్షాలతో పర్యావరణ సమతుల్యత**



వృక్షాలను సంరక్షిస్తే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ క్రీడా విభాగం వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా విభాగం పరిసరాలలో పలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్రీడా సంచాలకులు విజయ మోహన్, మలబార్ గోల్డ్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లుంబిని పార్కును అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి



విశాఖపట్నం : లుంబిని పార్కును మరింత అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జివియంసి కమిషనర్ హరి నారాయణన్ ఆదేశించారు. రూ. 1.36 కోట్లతో పార్కు సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. బుధవారం లుంబినీ పార్కు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని సెప్టెంబరు నాటికి గ్రీనరీ పనులు పూర్తి చేయాలని కోరారు. మొత్తం వ్యయానికి అదనంగా రీటెయినింగ్ వాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలుపగా వాటిని వ్యయంలో కలిపి తీసుకోవాలని పేర్కొన్నారు.

పర్యటనలో ఏ.పి గ్రీన్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ ఏ.వి.యస్.ఆర్.కె అప్పన్న, యస్.ఇ వినయ్‌కుమార్, అర్కిటెక్ట్ హర్షవర్ధన్, ఏడి(హెచ్) దామోదర్, ఇ.ఇ సుధాకర్, మోహర్ బాబ, ఏ.ఇ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా మన జిల్లా వెనుకబడి ఉంది

### మండల అధికారులపై అసహనం వ్యక్తపరిచిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్




విశాఖపట్నం: నవ నిర్మాణదీక్షలో భాగంగా వారం రోజుల పాటు జరుగుచున్న కార్య క్రమాలలో అనుకున్న లక్ష్యాలను సాధించడం లేదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండల అధికారులపై అసహనం వ్యక్తపరిచారు. బుధ వారం మండలాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతో పోలీస్తే మన జిల్లా వెనుకబడి వున్నదన్నారు. గ్రామ సభలకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యే విధంగా సాధికార మిత్రలు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిం చాలన్నారు. గ్రామదర్శినిలో భాగంగా సందర్శిస్తున్నప్పుడు ఆ గ్రామంలో చేపడుతున్న పను లను పర్యవేక్షించాలన్నారు. గ్రామసభలో ప్రజల నుండి వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం, అన్నింటిని యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను తెలియజెప్పడం, సాంస్కృతిక కార్య క్రమాలు, ఆటల పోటీలు, పింఛన్లు, రేషన్ కార్డులు, సంక్షేమశాఖల ద్వారా ఆస్తుల పంపిణీ, ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు, తదితర అంశాలను చేపట్టా లన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్ టెలికాస్ట్ చేయాలని, ఏ రోజు జరిగిన కార్యక్రమాన్ని ఆరోజు రాత్రికే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కొన్ని ఏజెన్సీ ప్రాంత మండలాలతో పాటు జివియంసి వార్డుల నుండి కూడా రిపోర్టులు సక్రమంగా రావడం లేదన్నారు. మండల ప్రత్యేకాధికారులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నివేదికలను సకాలంలో పంపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్-2 డా.సిరి, డ్వామా పిడి కల్యాణ చక్రవర్తి, ఎన్ఐసి పాషా, సిపిఒ రామ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకింగ్ రంగంపై అద్యయనానికి గీతంలో యుబిఐ పీఠం



సాగర్‌నగర్ః బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులపై నిరంతర అద్యయనానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) అద్యయన పీఠాన్ని నెలకొల్పడానికి సహకరిస్తామని బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కతూరియా హమి ఇచ్చారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియ కార్పోరేట్ కార్యాలయం ఉన్నతాధికారుల బృందంతో కలిసి బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్న సందర్శించిన ఆయన దేశంలోని బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుత పరిస్థితులను వివరించారు.

గీతంతో తమకు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందని ఇది ముందుముందు మరింతగా బలోపేతం అవుతుందన్నారు.

దేశంలో తాను చూసిన అత్యంత సుందరమైన, హరిత విశ్వవిద్యాలయ ప్రాంగణం గీతం అని ప్రశంసించారు. త్వరలో 100 సంవత్సరాలను పూర్తి చేసుకోనున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ పథకాలతో జాతి నిర్మాణంలో పాలుపంచుకుంటోందన్నారు. గత రెండేళ్ళలో 80వేల మందికి పైగా నిరుద్యోగ యువతకు ముద్రా రుణాల ద్వారా చేయూతనందించామన్నారు. బ్యాంకింగ్ రంగంపై అద్యయనాలకోసం అద్యయన పీఠం నెలకొల్పాలన్న గీతం ప్రతిపాదనను త్వరలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటామ న్నారు.

గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు గీతం ప్రగతిని వివరించగా, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు గాంధీయన్ అధ్యయన కేంద్రం, బ్యాంకింగ్ అధ్యయన కేంద్రం ప్రతిపాదనల గూర్చి వివరించారు.

కార్యక్రమంలో గీతం కార్యదర్శి బి.వి.మోహనరావు, పాలకవర్గ సభ్యుడు హమ్జాకె.మెహది, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ కె.వి.గుప్తా, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ గోపాలకృష్ణ, పరిపాలనా అధికారి వై.నాయుడు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎస్.ఎస్.చంద్ర శేఖర్, ప్రాంతీయ అధికారి కె.ఎస్.ఎన్.మూర్తి, బ్యాంక్ అధికారులు యు.రమేష్, రమణమూర్తి, ఆర్.నాగభుషణరావు, ఎన్.సుబ్బారావు, గీతం చీఫ్ ఇంజనీర్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY**
ignou THE PEOPLE'S UNIVERSITY
Visakhapatnam Regional Centre

**ADMISSION NOTIFICATION FOR JULY 2018 CYCLE**

ONLINE ADMISSION

**P.G. Programmes** M.A: ● English ● Hindi ● History ● Economics ● Philosophy ● Public Administration ● Political Science ● Sociology ● Distance Education ● Rural Development ● Tourism & Travel Management ● Gandhi & Peace Studies ● Gender & Development Studies ● Development Studies. ● M.Com ● MSW & many more...

**Degree Programmes** ✦ B.A. ✦ B.Com ✦ B.Sc ✦ BLIS ✦ BSW ✦ BTS

**P.G. Diploma / Diploma / P.G. Certificate / Certificate Programmes**
● Urban Planning & Development ● Applied Statistics ● Aquaculture ● Critical Care Nursing ● Journalism & Mass Communication ● Agriculture Policy ● Disaster Management ● Human Rights ● Tourism Studies ● International Business Operations ● Teaching of English ● Rural Development ● Nutrition & Health Education ● Women Empowerment & Development ● Business Skills ● Guidence ● Nutrition & Child Care ● Environmental Studies ● Functional English ● Food & Nutrition ● HIV & Family Education ● Educational Management & Administration ● APDF ● BPP ● Diary Technology ● Energy Technology Management ● Event Management ● NGO Management ● Information Technology ● Communication & IT Skills & Many more

Admission Form to be filled online at https://onlineadmission.ignou.ac.in/admission/

OFFLINE ADMISSION

Direct entry to Management Specialisation PG Diplomas in ● Human Resource Management ● Financial Management ● Operations Management ● Marketing Management ● Financial Markets Practice. Download free prospectus from IGNOU website and submit filled in application at Regional Centre, Visakhapatnam. **Any Graduate is eligible without Entrance Test.**

**Other Programmes** M.A. Education, MBA (Banking & Finance), Specialised B.Com and M.Com also offered in collaboration with the ICAI, ICSI for Company Secretary, Chartered Accountant & Cost Accountant candidates. Prospectus available at Regional Centre & Study Centres.

**FEE EXEMPTED TO THE SC / ST CANDIDATES FOR ALL ACADEMIC PROGRAMMES EXCEPT PG PROGRAMMES**

For more details contact: **IGNOU Regional Centre**, 2nd Floor, VUDA Complex, Ushodaya Junction, MVP Colony,Visakhapatnam-17, **Ph:0891-2511200/300/400,** Email: rcvisakhapatnam@ignou.ac.in, visit website: **www.ignou.ac.in** or **www.rcvishakhapatnam.ignou.ac.in**

**Study Centres:** **Dr. L. Bullayya College**, Visakhapatnam, Ph: 0891-2746293; **MVR College**, Gajuwaka, Ph: 9866661136; **Ideal College**, Kakinada, Ph: 0884 -2358515; **Government Arts College**, Rajahmundry, Ph: 0883-2433002, Mob: 9849639872; **SKBR College**, Amalapuram, Ph: 9849373773; **SGCSR College**, Rajam, Ph: 9491816025; **MRPG College**, Phoolbaugh, Vizianagaram. Ph: 7730084080, **DNR College**, Bhimavaram. Ph: 9866624444

**Regional Director**

Last Date for submission of form for all Degree & PG Programs is 15.07.2018
Last Date for submission of form for all Certificate & Diploma Programs is 30.06.2018
Please Visit: www.ignou.ac.in



అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకొని గురువారం విశాఖ వచ్చిన మంత్రి గంటా శ్రీనివాసరావుకు విశాఖ ఎయిర్ పోర్ట్‌లో ఘనస్వాగతం పలికిన కే. టి. బి సౌత్ బెల్ట్ అధ్యక్షుడు మండలి శేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ కరణంరెడ్డి నర్సింగరావు, సెక్రటరీ కరణం కనకారావు, ట్రెజరర్ పాండ్రంకి జయరాజ్ నాయుడు, ట్రస్టీ తాటికొండ కాశీ మరియు ఇతర కమిటీ సభ్యులు

## మంత్రి గంటాకు స్వాగతం పలికిన సింహాచలం టిడిపి నాయకులు



సింహాచలం : ఇటీవల అమెరికా డల్లాస్ లో జరిగిన టిడిపి మహానాడుకి హజరై దిగ్విజయంగా మహానాడు కార్యక్రమం ముగించుకొని విశాఖకు చేరుకున్న మంత్రి వర్యులు గంటాశ్రీనివసరావు గారికి ఎయిర్ పోర్ట్ లో సింహాచలం టిడిపి నాయకులు కలిసి ఆయనకు ఘనస్వాగతం పలికారు.

ముందుగా ఆయనకు పూలమాలవేసి శాలువా కప్పి అప్పన్న పటము ప్రసాదం అందజేసి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అర్బన్ ఉపాద్యక్షుడు పాశర్ల ప్రసాద్ 72 వ వర్డ్ ఇంచార్జి చిక్కాల విజయబాబు 72 వ వార్డు అద్యక్షుడు పి వి నరసింహం టిడిపి నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంకు ప్రెశిడెంట్ కర్రి అప్పలస్వామి టిడిపి నాయకులు,లంక సత్తిబాబు, గంట్ల కిరణ్, లండ శ్రీను నారావాల అప్పారావు మేకా కాసు గోపాల్ తోట మధు తదితరుల పాల్గొన్నారు

## చెరువులను సంరక్షించండి భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడండి

**- రాయల చెరువు సంరక్షణను వేగవంతం చేయండి - వాన నీటి నిల్వ, బూగర్భ జలాల స్దిరీకరణ లక్ష్యం**

**- వాకింగ్ ట్రాక్, ప్లాంటేషన్, ప్లే ఫీల్డ్ రూపొందించండి - యోగా కోసం స్థలం, పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించండి**

**- మురుగు నీటికి వేరే కాలువ ఏర్పాటు**

*- కమిషనర్ హరినారాయణన్*

విశాఖపట్నం, : ఐదవ జోన్‌కు చెందిన 58వ వార్డులోని చెరువులను సంరక్షించడం ద్వారా నీటి నిల్వ, భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా 58వ వార్డుకు చెందిన రాయల చెరువు పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాననీటి నిల్వ, భూగర్భ జలాల స్దిరీకరణ లక్ష్యంగా పనులు నిర్వహించాలని ఆదేశించారు. చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్, ప్లాంటేషన్, ప్లే ఫీల్డు రూపొందించాలని యోగా కై స్దలం కేటాయించాలని ఆదేశించారు.

చెరువులో మురుగు నీరు కలువకుండా వేరే గా కాలువ కు అనుసంధానించాలని పేర్కొన్నారు. పార్కులను ఏర్పాటు చేయాలని స్దానికులు కోరగా ఆర్.డబ్ల్యు.ఏ లు ప్రతిపాదనలు తో 1/3 వంతు అంచనా వ్యయాన్ని అందజేస్తే ఏర్పాటుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం స్దానిక మహిళలు పాఠశాలకు దారి లేదని గేటు ఏర్పాటు చేయాలని కోరగా అందుకు అంగీకరించారు.

అనంతరం వేటపాలెం స్మశానంలో ని సమస్యలను పరిశీలించి పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

రాయల చెరువు సంరక్షణకు 14వ ఫైనాన్స్ నిధులు, ఏ.పి.గ్రీన్ కార్పొరేషన్ నిధులు, నీరు -చెట్టు పథక నిధులను సమన్వయ పరచి నిర్వహించాలని ఆదేశించారు.

పర్యటనలో ఏ.పి గ్రీన్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ ఏ.వి.యస్.ఆర్.కె అప్పన్న, యస్.ఇ శివప్రసాదరాజు, జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఏడి(హెచ్) దామోదర్, ఇ.ఇ మోహర్ బాబ, నాగేశ్వరరావు, ఏసిపి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**యం.వి.డి ప్రాధమిక,**
**ఉన్నత పాఠశాలకు అన్ని మౌళిక సదుపాయాలు**

మహారాణిపేట దండు బజార్‌లోని యం.వి.డి ప్రాధమిక - ఉన్నత పాఠశాలకు అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. బుధవారం పాఠశాల పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నూతనంగా టాయిలెట్స్ ఏర్పాటు, రిట్రోఫిట్ ద్వారా మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. పాఠశాల భవనాలకు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేయడం, నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జివియంసి కమ్యూనిటీ హాలు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

పర్యటనలో యస్.ఇ వినయ్‌కుమార్, బాల్యం పి.ఓ రత్నకుమార్, ఇ.ఇ సుధాకర్, గణేష్‌కుమార్, రమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం పై అవగాహన

భీమునిపట్నం : మందు గుట్కా వలన త్రాగడం వలన జీవితం నాశనం అవుతోందని ప్రభుత్వ వైద్యాదికారి డి.సిద్దార్ధ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మందుబాబులకు ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్దార్థ్ మాట్లాడుతూ త్రాగుడుకి అలవాటు పడితే మత్తులో విచక్షణ కోల్పోవలసివస్తుందని అది అనేక అనర్థాలకు దారితీస్తుందని తెలిపారు. ఆరోగ్యంతో పాటు విలువైన డబ్బును కోల్పోవలనివనస్తుందని,అంతే కాకుండా అనేక ప్రాణాంతక వ్యాధులకు గురిఅవుతారని తెలిపారు.అందుకే మందుకు, గుట్కాకుదూరంగా ఉండాలని సూచించారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
టెండరు నెం. WAT-TRS-OT-18-19P4TFP
పని పేరు: WAP-4 AC ఎలెక్ట్రిక్ లోకో మోటివ్ యొక్కటైపు-HETT 5400, కాపర్ ఉండ్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు.
టెండరు విలువ: ₹13,22,357/-. బయానా: ₹26,450/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹2,360/-, పూర్తి చేయు కాలం: 06 నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 09.07.2018న 1500 గంటలకు
ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించ బడవు మరియు అట్లు అందిన మాన్యువల్ ఆఫర్లు తిరస్కరించబడతాయి.
ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ (TRS), విశాఖపట్నం
PR-125/J/18-19

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**సిగ్నలింగ్ పని**
ఇ-టెండరు ప్రకటన నెం. SNTPVSKP14LP IVPTOT060218 తేదీ. 01.06.2018
పని పేరు: 14 లివర్ గుమిటీ వద్ద పేనల్ ఇంటర్ లాకింగ్ ఏర్పాటు మరియు 4 క్యాబిన్స్ (నార్త్, సౌత్, నార్త్ వెస్ట్ & సౌత్ వెస్ట్) వద్ద సిగ్నలింగ్ గేర్స్ నిర్వహణ R&D యర్డుకు చెందినవి మరియు 14 లివర్ గుమిటీలు విశాఖపట్నం పోర్టు ట్రస్టు వద్ద.
సుమారు పని విలువ: ₹63,44,151/- బయానా: ₹1,26,890/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹5,000/-, పని పూర్తి చేయు కాలం: 09 (తొమ్మిది) నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 09.07.2018న 1200 గంటలకు.
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, (ప్రాజెక్టు), విశాఖపట్నం
PR-34/CB/18-19

# విజయభాను సంపాదకీయం

## రగులుతున్న రాజకీయ వేడి

దేశాన్ని ఇంతకాలం పాలించిన రాజకీయపక్షాలు వివిధ ప్రాంతాల సమస్యలను, ప్రజల మనోభావాలను ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా అనేక కుంపట్లు రగులుతున్నాయి. ఇప్పటికీ ఈ రాజకీయ పక్షాలు వాటిని ఆర్పడానికి యత్నించకపోగా, రాజకీయ లబ్ధి కోసం మరింత రగిలిస్తున్నాయి. ఇందుకు పౌరసత్వ సవరణ బిల్లు అసోంలో రగిలిస్తున్న ఆందోళన తాజా ఉదాహరణ. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ ముస్లింల ఓట్ల కోసం బెంగాలీల అక్రమ వలసను ప్రోత్సహించిందనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు బీజేపీ బెంగాలీ హిందువుల ఓట్ల కోసం పౌరసత్వ బిల్లు ప్రవేశపెట్టిందనే ఆగ్రహం అసోం ప్రజల్లో నెలకొన్నది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పౌరసత్వ (సవరణ) బిల్లు 2016 పట్ల అసోంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఈ బిల్లు విషయమై మేఘాలయలోనూ తీవ్ర వ్యతిరేకత ఉన్నది. ఈ బిల్లుపై ఏర్పాటైన సంయు క్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఇటీవల అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో అభిప్రాయ సేకరణకు వచ్చిన సందర్భంగా తీవ్ర నిరసన వ్యక్తమైంది. హిందువులు, ముస్లింలు అని కాదు, మాకు అక్రమ వలస వచ్చిన బెంగాలీలు ఎవరైనా ఆమోదించబోమని అసోం ప్రజలు కరాఖండిగా చెబుతున్నారు. అసోంలోని రచయితలు, విద్యావేత్తలు, పాత్రికేయులు, రాజకీయ విశ్లేషకులు, విద్యార్థి నేతలు, ఇతర భిన్నరంగాల వారు ఉద్యమబాట పడుతున్నారు. ఉల్ఫా తీవ్రవాద సం స్థలోని చర్చలకు సిద్ధపడిన ఉదారవాద వర్గం కూడా పౌరసత్వ బిల్లును ఉపసంహరించుకోక పోతే, శాంతి ప్రక్రియ నుంచి వైదొలుగుతామని హెచ్చరించింది. ఆందోళనకారులు కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలతో పాటు, అసోం ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్ దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం 2016 జూలై 15వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన పౌరస త్వ (సవరణ) బిల్లు-అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలనుంచి మతపరమైన అణిచివేత ను తప్పించుకోవడానికి మన దేశానికి వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు పౌరసత్వం కల్పించాలని ప్రతిపాదిస్తున్నది. 2014 డిసెంబర్ 31వ తేదీ వరకు వచ్చిన వారందరికి పౌరసత్వం కల్పించాలని ఈ బిల్లు నిర్దేశిస్తున్నది. దేశ విభజన సందర్భంగా నిబంధనల ప్రకారం మన దేశంలోకి వచ్చిన వారికి పౌరస త్వం కల్పించడానికి 1948 జూలై 19 గడువుగా దేశమంతా అమలులో ఉన్నది. కానీ 1985లో కుదిరిన అస్సాం ఒప్పందం ప్రకారం అసోంలోకి 1971 మార్చి 24 వరకు వచ్చిన వారికి (మతం తో నిమిత్తం లేకుండా) పౌరసత్వం ఇవ్వాలని ఉన్నది. తాము ఇప్పటికే 1971 వరకు వచ్చిన వారిని స్వీకరిస్తామని అంగీకరించి నష్టపోయామ ని అస్సామీ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా యి. అస్సాం ఒప్పందంలో ఇచ్చిన హామీలనే దశాబ్దాలు గడిచినా ఇంకా అమలు చేయలేదు. ఇప్పుడు 2014 వరకు వచ్చిన విదేశీయులందరికి (ముస్లింలు మినహా) పౌరసత్వం ఇవ్వాలంటే, బెంగాలీ హిందువుల అక్రమ వలసను ఆమోదించినట్టవుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అస్సాం ఒప్పందానికి విరుద్ధమని వారు అభ్యంత రం చెబుతున్నారు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమైనదని, అసోం పట్ల వివక్ష చూపుతున్నదని వారు వాదిస్తున్నారు. 2014 వరకు వచ్చిన బెంగాలీలను (హిందువులను) అనుమతిస్తే ఇక తాము జరిపిన విదేశీ వలస వ్యతిరేక ఉద్యమ లక్ష్యం నీరుగారిపోయినట్టే అనేది అసోం ప్రజల వాదన. తాజా భూమి పుత్రుల ఆందోళన మూలంగా అసోంలో, మేఘాలయలో ఉన్న బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాలు ఇరుకునపడ్డాయి. అసోంలోని అధికారపక్షంలో విభేదాలు మొదలయ్యాయి. మిత్రపక్షాలు ఆందోళనకారులతో జత కట్టాయి. రాష్టంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో అసోం ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్ ఢిల్లీ వెళ్ళి కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించారు. ఈ బిల్లు పట్ల ఆందోళన చెందవద్దని, అసోం ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతనే ఒక నిర్ణయానికి వస్తామని హోం మంత్రి హామీ ఇచ్చిన ట్టు ముఖ్యమంత్రి సోనోవాల్ వెల్లడించారు. 1985 అస్సాం ఒప్పందాన్ని అమలు చేయడాని కి ఒక కమిటీని వేస్తామని కూడా కేంద్రం హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. కానీ కేంద్ర ప్రభు త్వ హామీ పట్ల అసోం ప్రజలలో నమ్మకం కుదరడం లేదు. అస్సాం ఒప్పందాన్ని అమలు చేస్తామని అధికారానికి వచ్చిన బీజేపీ, తమ ఉనికికే ప్రమాదం తెస్తున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్రిపురలో ఇప్పటికే స్థానికులు అల్ప సంఖ్యాకులుగా మారారు. ఈశాన్య రాష్ట్రాలు సరిహద్దు ప్రాంతాలలో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల మధ్య, తెగల మధ్య వివాదాలున్నాయి. ఈ నేపథ్యంలో పౌరసత్వ బిల్లు ఈశాన్యంలో భయాందోళనలను సృష్టించడం సహజం. వనరుల పై పరాయి ఆధిపత్యం ఏర్పడటాన్ని ఏ ప్రాంతంలోని భూమిపుత్రులు అంగీకరించరు.

## తుమ్మపాల సుగర్‌ఫ్యాక్టరీ మనుగడకు చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి : తుమ్మపాల వివి రమణ సహకార చక్కెర కర్మాగారం మనుగడకు వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం ఆర్డీవో సూర్యకళకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా మూతపడి ఉన్న, ఫ్యాక్టరీని రానున్న క్రషింగ్‌కు సిద్ధం చేయాలని కోరారు. ఆయిలింగ్ పనులకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దశలవారీగా ఆదునీకరణకు చర్యలు చేపట్టాలని, కోరారు. కార్మికులకు బకాయి పడ్డ 44 నెలల జీతాలను వెంటనే చెల్లించాలని, కోరారు. ఇప్పటికే జీతాలు లేక 37 మందికి పైగా కార్మికులు మృతి చెందారని, మిగిలిన కార్మికులకు ఆ దుస్థితి పట్టకుండా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. లేకుంటే జిల్లా రైతు సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళనకు దిగాల్సి ఉంటుందన్నారు. సిపిఎం నాయకులు ఎ. బాలకృష్ణ, డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్, వ్యవసాయదారుల సంఘం నాయకులు విల్లూరి పైడారావు, గౌరీ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు విల్లూరి రాము, ప్రసంగిస్తూ ప్రభుత్వానికి తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులు సమస్యలను నివేదించి, అందుకు అవసరమైన పరిష్కార మార్గాలు పరిశీలించాలని విజ్ఞప్తి చేసారు. ఆర్డీవో మాట్లాడుతూ తప్పకుండా ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో రైతులు, కార్మికులు, ఆందోళన విరమించారు. ముందుగా అనకాపల్లి మండల సమావేశ మందిరంలో రైతులు, కార్మికులతో సమావేశం జరిగింది. అక్కడి నుండి, ప్రదర్శనగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నెహ్రూచౌక్ గుండా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సత్యనారాయణ, దాడి జయవీర్, దాడి జగన్ ప్రభాకర్, బాబీ, దొడ్డి రమణ, పెద్ద ఎత్తులో అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువకావాలి

### టీడీపి 40 వ వార్డు అధ్యక్షుడు జాకీరుద్దీన్

కంచరపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువకావాలని టీడీపి 40 వ వార్డు అద్యక్షుడు జాకీరుద్దీన్ పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది జ్యోతి నగర్ వార్డు కార్యలయంలో నవనిర్మాణ దీక్ష ఐదవ రోజు సందర్భంగా బుదవారం ఉదయం పార్టీ కర్యకర్తలతో దీక్ష చేపట్టారు . ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్టం లోటు బర్జెట్ లో ఉన్న రాష్ట్ర ప్రజలకు చేయూతనిచ్చి వృద్దులకు వితంతువులకు , వికలాంగులకు సక్రమంగా పెంక్షన్ అందేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేసారన్నారు . టీడీపి ప్రభుత్వం ప్రజలకందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు .

కార్యక్రమంలో టీడీపి వార్డు కార్యదర్శి జ్ఞానేష్ , మహిళా అద్యక్షురాలు ఈశరపు మంగమ్మ , జన్మభూమి కమిటీ సభ్యులు సత్యరావు , వార్డు శానేటరి ఇనస్పెక్టర్ రమణ , బిల్ కలెక్టర్ మోహనరావు , సి.ఓ జగదీశ్వరి , స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి తెలియజేసేందుకే నవనిర్మాణదీక్షలు : మంత్రి అయ్యన్న



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

గొలుగొండ : నాలుగేళ్ల అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే నవనిర్మాణదీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రాష్ట్ర భవనాల శాఖా మాత్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మండలంలో ఏటిగైరంపెట గ్రామంలో బుధవారం జరిగిన నవనిర్మాణదీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవనిర్మాణ దీక్ష కార్యక్రమం వల్ల గ్రామాల్లో జరుగుతున్న ప్రగతిపై అధికారుల సమక్షంలో సమీక్ష చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అబ్జర్వేటరీ పంచాయతీలో రెండు కోట్ల 60 లక్షల రూపాయలతో తారు రోడ్ల నిర్మాణం చేశామన్నారు. ఇప్పటివరకు పంచాయతీలో 5 కోట్ల 50 లక్షల రూపాయలతో అబివృద్ధి పనులు చేశామన్నారు.

తెలుగుదేశం ప్రభు త్వం ఆదరణ పథకం ద్వారా కులవృత్తులు వారికి, కుటుంబంలో ఎవరైనా మరణిస్తే కుటుంబం ఆదుకునేందుకు చంద్రన్నబీమా వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజలను అభివద్ధి చేస్తున్నామన్నారు. గర్భిణీలకు ప్రసవాలను ప్రభుత్వాసుపత్రిలోని చేసుకోవాలని, వారిని ప్రోత్సహించేందుకు ప్రతి తల్లికి ఆరువేల రూపాయలును అందజేస్తు న్నామన్నారు ఈ కార్య క్రమంలో ఆర్డీవో కొరాడ సూర్యారావు, డిఎల్‌పిఒ శిరీషారాణి, పంచాయతీరాజ్ సంపత్ కుమార్, హౌసింగ్ డిఇ సత్యంనాయుడు, ఇరి గేషన్ డిఈ చిన్నమ నాయుడు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపిడిఒ సువర్ణరాజు, ఎంపిటిసి నల్లబెల్లి సత్యవతి, సర్పంచ్ పాము భవానిలతో పాటుగా పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## పేదవాడి పక్కా గృహాలు నిర్మాణమే చంద్రబాబు ధ్యేయం



అనకాపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్టంలో నిరుపేదలందరికీ పక్కా గృహల నిర్మాణం కలల సహకారం నెరవేరనున్నదని టీడీపీ జిల్లా ప్రచార కార్యదర్శి కొణతాల రత్న కుమారి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో అనకాపల్లి నియోజకవర్గం నుండి, పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస యోజన పథకం కింద జిల్లాలో మొత్తం 4,120 పక్కా గృహాలు మంజూరయ్యాయని, వీటిలో ఒక అనకాపల్లి నియోజకవర్గానికే 2,250 ఇళ్లు మంజూరు కావడం, ఆనందదాయకమన్నారు. పేదవాడి పక్కా గృహం కళ నిజం అయ్యే రోజు దగ్గరలో ఉందన్నారు. అందుకు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేస్తున్న కృషి నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఈఈ నర్సింగరావు, డి.ఇ జయకుమార్, పి. సావిత్రి, ఎం. గౌరీ, కొణతాల దేవి, వానపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమయం కవి

### 'ప్రేమ'

సృష్టిలో తీయనిది ప్రేమోనోయ్
అనంతమైనది, అద్భుతమైనది ప్రేమ
ప్రపంచం అంతా ప్రేమమయం
సముద్రం నుండి అలలు
చంద్రుని నుండి వెన్నెల
సూర్యుని నుండి కిరణాలు
దైవం నుండి ప్రేమ దివ్యలీల
కర్కశ హృదయాన్ని మార్చే శక్తి
ప్రేమే సృష్టికి మూలం, జీవనాధారం
ప్రేమే ధర్మం, ప్రేమే భాష్యం
ప్రేమే కావ్యం, ప్రేమే సర్వశ్వం
ఎన్నటికీ మారనిది, త్యాగం కలిగి
ప్రతి ఫలాన్ని ఆశించనిది
నిత్యము, సత్యము, శాశ్వతము

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 9063622665

## పంచాంగం

మాసం : అధిక జ్యేష్ఠ ; తిథి :అష్టమి ఉ.7.52; పూర్వాభాద్ర సా.5.59; తె.వ.4.00ల — గురువారం 07-06-2018

**మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

**వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

**మిధునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందు తుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

**సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు.

**కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పని వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

**తుల** : ప్రయాణాల లోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

**వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత

. **ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించు కోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషిం చటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది.

**మకరం** :వృత్తిపరమైన సమా వేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయ త్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సమకారం లభిస్తుంది.

**కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు.

**మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తు లను కలుసుకుంటారు. ఉద్యోగ స్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..

# సాయిబాబా చిన్న కథలు



### 'భక్తి బాహాటము కారాదు'

మహారాజు చాలా బాధపడుతూ " అయ్యో! నేను నిద్రలో మైమరచి రామా! అని పలికానా? ఎన్నో సంవత్సరముల నుండి రామ నామమనే రత్నమును నా మనస్సులో దాచుకున్నాను. దానిని ఈనాడు బాహాటము చేశానే" అని అన్నాడు.

సాధనలు వ్యక్తిగతమైనవి. ఒకరిని గురించి మరొకరు తొందరపడి దృఢమైన అభిప్రాయములు ఏర్పరుచుకోరాదు. అనేదే ఈ కథలోని అంతరార్థం. మహారాజు గొప్ప భక్తుడా? మహారాణి గొప్ప భక్తురాలా?అనేది కాదు ఇక్కడి ప్రశ్న. ఎవరి స్వభావానుసారం వారు వ్యక్తిగత సాధనలు సలుపుతారు.

### ఆధిక్యత

ఒక కుటుంబంలో ఒక అత్తా కోడలు వుండేవారు. అత్తగారు కోడలితో "నన్ను అడగకుండా నీవు ఏ పనీ చేయకూడదు. నాకు తెలియకుండా ఏమీ చేయకూడదు" అని కట్టడి చేసింది.

ఒక దినము ఒక బిక్షగాడు వారి ఇంటి ముందు నిలుచుని "భవతి.. భిక్షాందేహి" అని అరిచాడు. కోడలు బయటకు వచ్చి "అయ్యా! నేను వెయ్యడానికి ఏమీ లేదు" అని చెప్పింది. బిక్షగాడు వేరే ఇంటికి వెళ్లి అరవసాగాడు. ఆ సమయంలో అత్తగారు పొరు గింటి అరుగుమీద కూర్చొని ఆ యింటి వారితో మాట్లాడుతున్నది.


అత్తగారు తన కోడలు భిక్షగాడికి సమాధానం చెప్పడం, ఆ భిక్షగాడు వెళ్లిపోవడం అంతా చూసింది. అత్తగారు గబగబా అరుగు దిగి, ఆ భిక్షగాడిని కేకలు వేసి పిలిచింది. అత్తగారు తమ ఇంటి లోపలికి వెళ్లింది. పాపం! ఆ భిక్షగాడు "పెద్దమ్మగారు ఏదో పెడతారు, అందుకే ఇలా పిల్చారు" అనే ఆశతో వారింటి ముందు నిల్చున్నాడు. కొంత సేపయిన తరువాత అత్తగారు బయటకు వచ్చి "ఏమీ లేదు. వెళ్లు.. వెళ్లు.." అన్నది. భిక్షగాడు తిట్టుకుంటూ వెళ్లాడు.

అత్తగారు ఎందుకు ఇట్లా చేసింది. తాను ఉన్నంత వరకు కోడలికి ఆధిపత్యం ఉండకూడదు. ఆమె ఎవరితోనైనా మాట్లాడడానికి గాని, పనిని చేయడానికి గానీ హక్కు లేదు. భిక్షగానికి కూడా "ఏమీ లేదు" అని తన అత్తగారి హెూదాలో చెప్పాలి గాని, కోడలెవరు ఆ సంగతి చెప్పడానికి అని ఆమె భావన. ఈ విధమైన భావన అత్తా కోడళ్ళ మధ్యన ఉండరాదు.

అసలు ఎవరి మధ్యా ఉండరాదు. కుటుంబములో అందరూ పరస్పరం ప్రేమ భావంతో వ్యవహరించాలి. అప్పుడే ఆనందం.

... సశేషం

## సంకీర్తన



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలి

## ఆర్డీవో సూర్యారావు



గొలుగొండ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి చేరవేయాలని నర్సీపట్నం ఆర్డీవో కె.సూర్యారావు అన్నారు. మంగళవారం గొలుగొండ జోగుంపేట గ్రామాలో జరిగిన నవనిర్మాణదీక్షలో ఆయన పాల్గన్నారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేందుకు కృషి చేస్తున్నామన్నారు. నవనిర్మాణ దీక్షలు విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బాబ్జి, పంచాయతీ కార్యదర్శి రఘురాం, అంగన్వాడీ కార్యకర్తలు హాస్టల్ వార్డెన్ పాటుగా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కాంప్లెక్స్‌లో మూత్రశాల ప్రారంభం



నర్సీపట్నం : నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్‌లో ప్రయాణికుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన మూత్రశాలను నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూత్రశాలలను ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులకు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర మిషన్‌లో జనవరి నెలలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్2018లో భాగంగా పురపాలక సంఘంనకు నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి కోరామన్నారు. దీంతో నిధులు మంజూరు చేయడం వల్ల దీని నిర్మాణం చేపట్టామన్నారు. ప్రయాణికులు, ప్రజలు వీటిని ఉపయోగించుకొని స్వచ్ఛ మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.

# ఎన్టీపీసీ సహకారముతో ధర్మారాయుడుపేటలో ఆర్వోప్లాంట్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా హాజరైన బండారు



పరవాడ: పరవాడ మండలము రావాడ పంచాయితీ ధర్మారాయుడుపేటగ్రామంలో ఎన్టీపీసీ సియస్ అర్ నిదులు సుమారు పదకుండు లక్షలఅరవైమూడువేలువెచ్చించి అర్వోప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈవాటర్ ప్లాంట్‌ను బుధవారము స్ధానికశాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై అతని చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరము ఆయన మాట్లడుతూఎన్టీపీసీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.సాహు జిఎమ్ ఒఅండ్ అమ్ ,సరోజ చల్లూరి (జనరల్ మేనజర్ టి.యస్ ), జిల్లా ప్రాదేశిక సభ్యులుపైల జగన్నాధరావు, ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, రావాడసర్పంచ్ వియ్యపు లక్ష్మి, జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్నా, మండలపార్టి ప్రెసిడెంట్ బొండాసన్నిదేముడు, అనకాపల్లి మార్కెటింగ్ కమిటిడైరక్టర్ కూండ్రపు శ్రీరామూర్తి, కావలిరాజు, జోగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా విజయానికి అందరూ కృషి చేయాలి



విజయనగరం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి, జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతీ కార్యకర్త తమశక్తి వంచన లేకుండా కృషి చేయాలని యువజన నాయకులు జి.ఈశ్వర్‌కౌశిక్ అన్నారు. బుధవారం పట్టణంలోని 16వ వార్డులో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోడసింగి ఈశ్వర రావు, పొంతపల్లి గోపీ ఆధ్వర్యంలో 17వ వార్డులో రాష్ట్రబిసి సెల్ ప్రధాన కార్యదర్శి బొద్దాన అప్పారావుల ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎస్.బంగారునాయుడు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు అల్లు చాణక్యతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని వర్గాల వారిని మోసం చేసిన చంద్రబాబుకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం చెప్పాలన్నారు. ప్రత్యేక హెూదా విషయంలో నాలుగేళ్లు బిజెపితో చెలిమిచేసి ఏమీచేయలేక ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత, జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ప్యాకేజీ ముద్దు అన్న చంద్రబాబు హెూదా విషయంలో యుటర్న్ తీసుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నాయకులు పొట్నూరు కేశవ, కరణం రమేష్, చిన్నిరవి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతగిరి : మండలంలోని బుధవారం కోనపురం పంచాయతీలోగల గోండియాగూడా గ్రామంలో గల రోడ్డునకు అరకువేలీ శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరరావు ప్రభుత్వ విప్ శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈరోడ్డువలన గోండియాగూడ గ్రామ ప్రజలకు చాలా ఉపయోగం ఉంటుందని ప్రజలు తెలిపారు.**



# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య

రోలుగుంట : బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యాశాఖాధికారులు చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమాన్ని మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసేందుకు ఉపాధ్యాయులు కసరత్తు ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లోను ప్రారంభించారు. రోలుగుంట మెయిన్ స్కూల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామంలో బడి ఈడు పిల్లల గుర్తింపు సర్వేను ప్రారంభించారు. ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు, అంగన్వాడీ, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నారు.

# నేడు మంత్రి అయ్యన్న పర్యటన

నాతవరం : ఈ నెల 7న నాతవరం మండలంలో రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పర్యటించనున్నారన్నారు. జిల్లేడుపూడిలోని ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణతో పాటు డి.యర్రవరంలో 2 కోట్లతో హాస్టల్ బిల్డింగ్‌కు శంకుస్థాపన చేయనున్నారని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు తెలియజేశారు.

# వేసవి విజ్ఞాన శిబిరం విజేతలకు బహుమతులు సిద్ధం

రావికమతం : కొత్తకోటశాఖా గ్రంధాలయంలో ఏప్రిల్ 25 నుంచి విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించామని కొత్తకోట గ్రంధాలయాధికారి అర్.కన్నబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 45 రోజుల పాటుపిల్లలకు వివిధ రకాల కార్యక్రమాలు, ఆటలు, పాటలు, ఇంగ్లీషు గ్రామర్, తెలుగు పద్యాలు, క్రాఫ్ట్, డ్రాయింగ్, డైలీ మేనేజ్‌మెంట్ అనేక అంశాలపై పిల్లలను ఉత్తేజపర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 7న గ్రంధాలయంలో బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. దాతలు అందించిన ఆధ్యాత్మిక గ్రంధాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ వారు, సరఫరా చేశారన్నారు.

# కులధృవీకరణ పత్రాలు పంపిణికీ చర్యలు

కొయ్యూరు : నవనిర్మాణ దీక్షల్లో వచ్చిన 2,651 కులధృవీకరణ పత్రాలు మహాసంకల్పం కార్యక్రమం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని తహశీల్దార్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. విద్యార్థుల దరఖాస్తులను పరిశీలన చేసి 8వ తేదీన సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేస్తామన్నారు.

# అబివృద్ధి పనులకు శంకుస్థాపన .....



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిది శివాలయం సమీపంలో 50 లక్షల వ్యయంతో గెడ్డ రక్షణ గోడ , కాల్వల నిర్మాణ పనులకు సంబందించి టీడీపి 41 వ వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాద్ బుదవారం ఉదయం శంకుస్థాపన చేశారు . వార్డు అబివృద్ధి పనుల్లో బాగంగా పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే గణబాబు అదేశాల మేరకు శంకుస్థాపన చేసినట్లు ఈసందర్భంగా ఆయన తెలియజేశారు . కార్యక్రమంలో జీవీఎంసీ వర్క్స్ ఎ .ఈ మణికుమారి పెద్ద సంఖ్యలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .

# బంగారుతల్లి వృద్ధాశ్రమంలో వాటర్ ప్లాంటును ప్రారంభించిన బండారు



సింహాచలం : శ్రీనివాస్‌నగర్ లో గల బంగారుతల్లి వృద్ధాశ్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ 2 .5 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన కంజెన్ మిరాకిల్ వాటర్ ప్యూరిపై ప్లాంటును ఎం ఎల్ ఏ బండారుసత్యన్నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్లాంటును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అర్బన్ ఉపాద్యక్షుడు పాశర్ల ప్రసాద్ 72 వ వార్డు అద్యక్షుడు పిసిని వరహానరసింహం ఇతర టిడిపి నాయకులు మరియు వృద్ధాశ్రమం నిర్వహకులు సిబ్బంది పాల్గొన్నారు.

# దండబాడు గ్రామంలో నవనిర్మాణదీక్ష

అనంతగిరి : మండలం లోని బుధవారం దిగువశోభ పంచాయతీ లోగల దండబాడు గ్రామంలో నవనిర్మాణ దిక్షలో అరకులోయ శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరరావు పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కాంగ్రెస్ బిజెపి వారు ఆంధ్రప్రదేశ్ ను విభజన ఎలాచేసారూ అన్న దానపై ప్రజలకు సవివరంగా తెలియపరిచారు. వర్షం పడుతున్నా తడుస్తూ ప్రజలందరు ఉన్నారు .ఈ కార్యక్రమమునకు అనంతగిరి ఎంపీపి శ్రీమతిగుజ్జెలపైడితల్లి జిల్లా పరిషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు మండల తహసీల్దార్ లింగయ్య ఎంపీడీఓ యన్ రమేష్ రామన్ ఇఓఆర్ డి మల్లేశ్వర్రావు యస్ మ్ డిఈ స్తానిక ఎంపీటీసీ దీ సరి గంగరాజు తెలుగుదేశం నాయకులు బుజ్జిబాబు తడబరిక ఆనంద్ మొసియ జోగులు మఠంబుద్దు పాల్గొన్నారు ఈకార్యక్రమమునకు ఎటు వంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ అనంతగిరి యస్ ఐ డోలవెంకన్న పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు.

# మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన




నర్సీపట్నం : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి.సత్తిబాబు ఆద్వర్యంలో బుధవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఎదురుగా ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు మాట్లాడుతూ నర్సీపట్నంలో అమలు చేయాలనుకుంటున్న 279జిఒను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఈ జిఒ వలన కార్మికులకు పనిభారం పెరిగి తీవ్ర ఇబ్బందులు గురయ్యే అవకాశముందవన్నారు.

కాంట్రాక్టర్లకు పని బెత్తాయింపులో ఉన్న శ్రద్ధ కార్మికులకు ఎదురయ్యే సమస్యలపై ఉండదన్నార.

అధికారులే మాకు పని, జీతాలు, పిఎఫ్ వంటివి అజమాయిషి చేయాలని భావిస్తున్నామన్నారు. 151 జిఒ ప్రకారం జీతాలు ఇవ్వాలన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచిన జీతం అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పిఎఫ్‌లు అమలు చేయాలని, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు మట్టి ఖర్చులు ఇవ్వాలని కోరారు. 2016 ఆగస్టు నుండి మాకు రావాల్సిన బకాయి జీతం(జిఒ 151 ప్రకారం) వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పంచకర్ల సమక్షంలో వైసిపి కార్యకర్తలు చేరిక



యలమంచిలి రూరల్ : అచ్యుతాపురం మండల కేంద్రంలోని యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు కార్యాలయములో జడ్.చింతువ పంచాయతి-లోవపాలెం గ్రామం నుండి సుమారు 100 మంది వైసిపి కార్యకర్తలు టీడీపీ జిల్లా అధ్యక్షులు, యలమంచిలి ఎమ్మెల్యే రమేష్‌బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని పార్టీ కండువ కప్పి వారిని సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఆకర్షితులైన వైసిపి నుంచి టీడీపీలో చేరారన్నారు. కష్టించి పని చేసిన వారికి పార్టీలో ఎప్పుడు మంచి స్థానం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమమలో మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షులు, మండల తెలుగు దేశం పార్టీ అద్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,టీడీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గన్నారు. నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 నుండి తెలుగు చలనచిత్ర సినీ సంగీత గానోత్సవాలు

విశాఖపట్నం : సాంస్కృతిక సంగీత సేవా సంస్థ మెలోడి క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ప్రేమసమాజం ఆడిటోరియంలో ఈ నెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు 8 రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం 6-30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తెలుగు చలనచిత్ర అగ్రకథానాయకులు, యువ కథా నాయకులు నటించిన పలు తెలుగు చలనచిత్రాలలోని గీతాలతో తెలుగు చలనచిత్ర సినీ సంగీత గానోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాము.


మెలోడి క్రియేటర్స్ సాంస్కృతిక సినీ సంగీత సంస్థ సభ్యులు మరియు నగరానికి చెందిన పలువురు ప్రముఖ గాయనీగాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్‌టిఆర్, బాలకృష్ణ, ఎఎన్ఆర్, నాగార్జున, కృష్ణ, మహేష్, శోభన్ బాబు, కృష్ణంరాజు, చిరంజీవి, పవన్‌కళ్యాణ్, వెంకటేష్, జూనియర్ ఎన్‌టిఆర్‌లు నటించిన పలు తెలుగు చలనచిత్రాల్లోని సినీ గీతాలను ఆలపిస్తారు. వీరికి నగరానికి చెందిన ప్రముఖ సంగీత వాద్య కళాకారులు సంగీత సహకారాన్ని అందజేస్తున్నారు. సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి. సత్యన్నారాయణ ఆధ్వర్యంలో కార్యదర్శి ఎం.వి.రాజశేఖర్, కన్వీనర్ కడలిల సారథ్యంలో పై కార్యక్రమం కొనసాగుతుంది.

పై కార్యక్రమానికి ప్రవేశం ఉచితం. కళాభిమానులు, సంగీతప్రియులు యావన్మంది పాల్గొని పై కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సిందిగా కోరుతున్నాం.

**సత్కార గ్రహీతలు:-** విశాఖ నగరంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరచి విశాఖ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పిన చక్కని గాయకులుగా, గాయనీమణులుగా, వాద్యకారులుగా పేరుగాంచిన గార అరుణ, బి.రాజేశ్వరి, జి.కె.రావూజి, ఎ.ఎస్.జాన్, కె.బ్రహ్మాజి, ఎ.చలం, డి.వైకుంఠరావు, నవయుగ సత్యంలాంటి ప్రముఖులను ఘనంగా సత్కరిస్తున్నాము.

# కిడ్నీ వ్యాధి బాధిత బాలికకు చేయూత

కంచరపాలెం : గత మూడునెలలుగా కిడ్నీ వ్యాది తో బాధపడుతున్న మదీనా వలి 17 బాలికకు స్థానికులు అండగ నిలిచారు . ఈ మేరకు ముస్లిం తాటిచెట్లపాలెం వద్ద నివాస ముంటున్న బాలికకు ఒక్కొక్కరిగా ఆర్థిక సహాయం అందించి అండగ నిలుస్తున్నారు . అందుకు సంబందించి బుదవారం ఉదయం బాలిక నివాసం వద్ద చేరుకొని



**బాలికకు వైద్య ఖర్చుల నిమిత్తం**

జీవీఎంసీ కంట్రాక్టర్ బ్రిక్ సన్ ఇంజనీరింగ్స్ మగబుల్ భాయిజాన్ పది వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందించగా యలమంచిలి మండలం రేగుపాలెం ఎం .పి టి.సి శ్రీను ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు

# రావాడలో నవనిర్మాణదీక్ష



పరవాడ: పరవాడ మండలము రావాడ పంచాయితీలో బుధవారము నవ నిర్మాణదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి అతిథిగాపెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి హాజరై ప్రజలుచేత నవనిర్మాణప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రాదేశిక సభ్యులు పైల జగన్నాధరావు, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Vemula Lakshmi (old name) Residing at D.No.1-22, Kapuluppada Village, Bheemunipatnam Mandal Visakhapatnam Shall hence forth be known as GUDLA RAJESWARI (new name)

# చిత్రభాను



## ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నా!

జీవితం ఒక ప్రవాహం లాంటిది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సాగిపోవాల్సిందే. సినిమా పరాజయం పాలయిందని ఆలోచిస్తూ కూర్చుంటే విలువైన కాలాన్ని నష్టం పోవడం తప్ప ఏమీ మిగలదు. విజయం తాలూకు అనుభూతి కూడా కొద్ది రోజులే వుంటుంది కాబట్టి జయాపజయాల గురించి ఎక్కువ ఆలోచించకుండా మన ప్రయాణాన్ని ప్రేమిస్తూ ముందుకుసాగాలి అని అంటున్నది ఢిల్లీ సోయగం రాశీఖన్నా. స్వతహాగా కవిత్వ ప్రేమికురాలైన ఈ అమ్మడి ప్రతి మాటలో ఏదో తాత్వికత ధ్వనిస్తుంటుంది. పెద్ద లక్ష్యాల్ని ఎంచుకొని తాను పరిశ్రమలోకి రాలేదని, సాధించిన విజయాలకు ఎంతో సంత ృప్తిగా వున్నానని చెప్పింది రాశీఖన్నా. ఆమె మాట్లాడుతూ ప్రతి సినిమాకు నేను అంకితభావంతో పనిచేస్తాను. నటనాపరంగా ఏదైనా తప్పుచేస్తే తదుపరి సినిమాలో సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తాను. అంతేకాని సినిమా ఫెయిల్ అయిందని బాధపడను. సినిమా ఫలితాన్ని కథానాయికలు ఎక్కువగా ప్రభావితం చేయలేరు కాబట్టి జయాపజయాల గురించి ఎక్కువగా ఆలోచించను. నా సినీ ప్రయాణంలోని ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నాను అని చెప్పింది. ప్రయోగాత్మక పాత్రల్లో నటించడానికి సిద్ధంగా వున్నానని, దర్శకులు అలాంటి కథల్ని తీసుకొస్తే తప్పకుండా నటిస్తానని చెప్పింది రాశీఖన్నా. ఈ ఏడాది తొలిప్రేమ చిత్రంతో చక్కటి విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సుందరి తెలుగులో నితిన్ సరసన శ్రీనివాస కల్యాణం చిత్రంలో నటిస్తున్నది. తమిళంలో రెండు చిత్రాలు చేస్తూ బిజీగా ఉంది.

## మహాలక్ష్మి తెలుగుదనం



కంగనారనౌత్ కథానాయికగా బాలీవుడ్‌లో రూపొందిన క్వీన్ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు జాతీయ పురస్కారాల్ని దక్కించుకుంది. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో ఒకేసారి రీమేక్ కానున్నది. తెలుగులో తమన్నా కథానాయికగా నటిస్తున్నది. ఈ చిత్రానికి దటీజ్ మహాలక్ష్మి అనే పేరును ఖరారు చేశారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ మైసూర్‌లో జరుగుతున్నది. సెట్స్‌లో కన్నడ వెర్షన్‌లో హీరోయిన్‌గా నటిస్తున్న పరుల్‌యాదవ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ సంబరాల్లో ముక్కుపుడక, కళ్లజోడు ధరించి చీరకట్టులో పూర్తిగా సంప్రదాయబద్ధంగా కనిపించింది తమన్నా. ఆమె లుక్ అభిమానులందరిని ఆకట్టుకుంటున్నది. 100పర్సెంట్‌లవ్ చిత్రంలో తాను పోషించిన పాత్ర పేరుతోనే ఈ చిత్రానికి దటీజ్ మహాలక్ష్మి అనే టైటిల్‌ను నిర్ణయించడం ఆనందంగా ఉందని తమన్నా తెలిపింది. సిద్దు జొన్నలగడ్డ ఈ చిత్రంలో కీలక పాత్రను పోషిస్తున్నారు.

తెలుగు రీమేక్‌కు ప్రశాంత్‌వర్మ దర్శకత్వం వహిస్తుండగా, తమిళ, కన్నడ వెర్షన్స్‌కు రమేష్ అరవింద్ ఆ బాధ్యతల్ని చేపట్టారు. మనుకుమారన్ నిర్మిస్తున్నారు.

తమిళ వెర్షన్‌లో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నది. బాలీవుడ్‌లో కమర్షియల్‌గా చక్కటి విజయం సాధించిన ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ రీమేక్‌లు ప్రస్తుతం అందరి ద ృష్టిని ఆకర్షిస్తున్నాయి.

## రూ. 1000 కోట్ల ఆస్తి ఉంది... హీరో సంచలన ప్రకటన!



సౌత్ సినిమా పరిశ్రమలోని హీరోల్లో తమిళ స్టార్ శింబు తరచూ ఏదో ఒక కాంట్రవర్సీతో వార్తల్లో ఉంటారు. హీరోయిన్లతో ఎఫైర్లు, నిర్మాతలను ఇబ్బందులకు గురి చేయడం, తోటి తమిళ హీరోలతో గొడవలు పడుతూ రచ్చకెక్కడం లాంటివి గతంలో చూశాం. శింబు సరైన సమయానికి షూటింగుకు వెళ్లక నష్టపోయిన ఫిల్మ్ మేకర్స్ చాలా మందే ఉన్నారు. కొందరైతే ఆయనతో సినిమా అంటేనే భయపడి పారిపోయే పరిస్థితి. చివరకు శింబుతో క్లోజ్‌గా ఉండే గౌతమ్ మీనన్, అదిక్ రవిచంద్రన్, పాండిరాజ్ లాంటి వారు సైతం అతడి లేజీనెస్ మీద ఎన్నోసార్లు విమర్శలు చేశారు. తాజాగా శింబు పిఆర్ టీమ్ అతడు చేయబోయే నెక్స్ట్ 3 సినిమాలు ప్రకటించారు. ఒక్క సినిమానే అనుకున్న సమయానికి పూర్తి చేయలేని శింబు... ఒకేసారి మూడు సినిమాలు అనౌన్స్ చేయడంపై విమర్శలు వచ్చాయి. ఒకేసారి మూడు సినిమాలు ప్రకటించడంపై చాలా మంది నుండి కౌంటర్స్ రావడం.... లేజీ ఫెల్లో అంటూ పలువురు విమర్శలు చేయడంతో వారికి సమాధానంగా శింబు ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. అందులో పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. 'మా నాన్నతో నా తొలి సినిమా చేసినప్పటి నుండే నేను షూటింగుకు ఉదయం 10 గంటలకు వచ్చేవాడిని. ఇది నా నిర్లక్ష్యం కాదు... ముందు నుండీ నాకు ఇదే అలవాటు, ఎంతో కంఫర్టబుల్ లైఫ్ నాది, అలాగే ఉండటానికి ఇష్టపడతాను, రోబోలా బ్రతకడం నా వల్లకాదు.... అని శింబు వెల్లడించారు. మా తల్లిదండ్రుల డబ్బుతో కాకుండా సొంతగా నేను సంపాదించుకుని సంతోషంగా ఉన్నాను. బహిరంగంగా చెబుతున్నాను నాకు రూ. 1000 కోట్ల ఆస్తి ఉంది. అందుకే నేను మరింత సంతోషంగా జీవించాలని అనుకుంటున్నాను, కానీ కొందరు ఈ విషయాన్ని అర్థం చేసుకోవడం లేదు అని శింబు తెలిపారు.

## గ్రామసభకు మీడియాకు ఎందుకు అనుమతిలేదు?

### వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల జిల్లా సమన్వయకర్త చిన్నశ్రీను ప్రశ్న

విజయనగరం : శృంగవరపుకోట నియోజకవర్గం జమ్మాదేవిపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం నిర్వహించిన గ్రామ సందర్శన సభకు మీడియాను ఎందుకు అనుమతించ లేదో కలెక్టరు జిల్లా ప్రజలకు తెలపాలని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమా? లేక తెలుగుదేశం పార్టీ రాజకీయ సభా అన్నది తేలాల్చి ఉందని ఆయన అన్నారు. స్థానిక సత్యాకార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. శృంగవరపుకోట నియోజక వర్గంలో ఏ సంక్షేమ పథకం అమలు జరిగినా ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా అన్నింటా అవినీతి వరదలై పారిందని, గ్రామస్థులు ఈ అవినీతిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తారని భయపడి మీడియాను దూరంగా ఉంచారా? లేదా ముఖ్యమంత్రి ఎవరితో నైనా రహస్య సంభాషణలు జరిపారా అన్న అనుమానం కలుగుతుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఆ నియోజక వర్గంలో నీరు చెట్టు, పేదల పెన్సన్లు, గృహాలు మంజూరు, రేషన్లు కార్డులు వంటి పంపిణీలలో ఎమ్మెల్యే మొదలు జన్మభూమి కమిటీ సభ్యులు వరకు కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. చివరకు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చే సి.ఎం.రిలీఫ్‌పండ్ సహాయంలో కూడా కక్కుర్తి పడ్డారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం శాసన సభ్యురాలు కోళ్ల లలితకుమారిగాని, మంత్రి సుజయ్ కృష్ణరంగారావుతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు జిల్లాలో గల ప్రజా సమస్యలుపైగాని, మూతపడ్డ పరిశ్రమలు గూరించిగాని ముఖ్యమంత్రి సభలో ఎందుకు ప్రస్తావించ లేదని నిలదీశారు. నవనిర్మాణ దీక్షను ప్రజాసమస్యల ప్రస్తావన వేదికగా కాకుండా ఒక రాజకీయ సభలో నిర్వహించారని ఆయన మండి పడ్డారు. జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్నారంటే ఆ నియోజక వర్గానికిగాని, జిల్లాకు గాని ముఖ్యమంత్రి వరాలు ప్రకటిస్తారని ప్రజలు భావించారని, అందుకు విరుద్ధంగా ఆయన ప్రతిపక్ష వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై విమర్శలుకు ఆ వేదికను ముఖ్యమంత్రి వినియోగించుకున్నారన్నారు. గతంలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించినపుడు ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని అందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని భోగాపురం విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లా రూపురేఖలు మారిపోతాయని అప్పట్లో చంద్రబాబు చెప్పారని నిన్న ఎస్.కోట సభలో ఎయిర్‌పోర్టు కోసం అసలు మాట్లాడ లేదన్నారు. ఆయన ప్రకటించిన ప్రభుత్వ వైద్యకళాశాల ప్రస్తావన లేదన్నారు. ఎస్.కోట నియోజకవర్గం పరిధిలోని భీమసింగి చక్కెర కర్మాగారంలో యాభైవేల టన్నుల క్రషింగ్ పడిపోయి మూసివేతకు సిద్ధమవుతున్నా స్థానిక శాసన సభ్యురాలికి పరిశ్రమ కోసం పట్టక పోవడం విచారకరమన్నారు. జిల్లాలో నెల్లిమర్ల, బొబ్బిలి, ఎస్‌కోట నియోజకవర్గాలలో గల పరిశ్రమలు మూతపడి కార్మికులు రోడ్డున పడ్డ విషయం ముఖ్యమంత్రికి పట్టదా? అని శ్రీనివాసరావు ప్రశ్నిస్తూ మీరు ఎవరి బాగుకోసం నవనిర్మాణ దీక్షలు చేస్తున్నారని నిలదీశారు. ముఖ్యమంత్రి సభ అడ్డం పెట్టుకొని ఆ నియోజకవర్గం నేతలు నిధులు వసూలు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలకు, రైతులకు సాగునీరు త్రాగునీరిస్తున్నామని గొప్పలు చెబుతున్న తెలుగుదేశం నేతలు ఇప్పటికి తోటపల్లికి పిల్లకాలువలు పూర్తి చేయలేదని తోటపల్లిని గత కాంగ్రెస్ పాలనలో నాటి మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో 90శాతం పనులు పూర్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

ప్రజావ్యతిరేక పాలనతో అవినీతికి పాల్పడుతున్న తెలుగుదేశం పాలనకు 2019లో ప్రజలు బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు. ఎస్.కోట నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త ఏ.కె.వి.జోగినాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనతో ప్రజాధనం దుర్వినియోగం అయింది తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. శ్రీకాకుళంతో పాటు జిల్లాలోని పలు డిపోలు నుండి 187 ఆర్టీసి బస్సులలో ప్రజలను సభకు తరలించారని ఆయన పేర్కొన్నారు. గత కాంగ్రెస్ పాలనలో ప్రతిపాదించిన పెందుర్తి నుండి బొడ్డవర వరకు వందకోట్లతో నాలుగు లైన్ల రహదారి పైళ్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంటే ముఖ్యమంత్రి దీనిపై చొరవ తీసుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి రొంగలి జగన్నాధం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టి సీమలో 16వందల కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు.

ఈ సమావేశంలో ఎ.ఎమ్.సి.మాజీ చైర్మన్ గుడివాడ రాజేశ్వరావు, జగ్గునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏడాది బస్సుపాసులు : ఆర్టీసి ఆర్‌ఎం అప్పలరాజు

విజయనగరం : విద్యార్దినీ విద్యార్థులకు శుభవార్త. ఎట్టకేలకు రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ అధికారులు విద్యార్థినీ విద్యార్ధులపై కరుణ చూపించారు. విద్యా సంవత్సరం మొత్తానికి ఒకే పాస్‌ను జారీ చేసేందుకు నిర్ణయించారు. ఈ విధానాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేస్తున్నట్లు ఆర్టీసీ విజయనగరం రీజనల్ మేనేజర్ అంధవరపు అప్పలరాజు చెప్పారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జారీ చేస్తున్న నెలవారీ బస్‌పాసుల వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.

రెన్యువల్‌కోసం ఒక్కొక్కసారి కళాశాలలకు గైర్హాజరయ్యే పరిస్థితికూడా నెలకొంటుందన్నారు. ఈ పరిస్థితిని గమనించి విద్యా సంవత్సరం మొత్తం ఒకేవిధమైన పాస్‌ను పొందే వెసులుబాటును కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా నిన్నమొన్నటి వరకు కార్డు ఒకటి, రెన్యువల్‌కు మరొకటి చొప్పున రెండు ఉండేవని ఇప్పుడు రెండూ కలిపి ఒకకార్డునే జారీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతీ నెల రెన్యువల్ కోసం అధనంగా చెల్లించే 40 రూపాయలను ఈ విధానంతో ఆదా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ ఏడాది జూన్ నెల నుంచి సెప్టెంబర్ నెలలోపు ఆయా పాఠశాల, కళాశాలవిద్యా సంవత్సరాన్ని ఆధారం చేసుకుని పాస్‌లు ఇస్తామన్నారు. సెప్టెంబర్ నెల దాటిన పక్షంలో త్రైమాసిక పాసులను జారీ చేస్తామన్నారు. ఏడాదిపాసును ఒకేసారి పొందేందుకు ఆర్థికపరమైన సమస్య ఏదైనా ఉన్నట్లయితే అటువంటి విద్యార్థులకు త్రైమాసిక పాసులను అందజేయనున్నామన్నారు. ఇందుకోసం దరఖాస్తులను ఆర్టీసీ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు. నమోదైన విద్యార్థినీ విద్యార్థుల సంఖ్యను బట్టి ఏ రూట్‌లో ఎంతమంది ఉన్నారన్నది అంచనా వేసి తదనుగుణంగా ప్రత్యేకంగా బడిబస్సులను నడపనున్నట్లు తెలిపారు.


వైజాగ్ : శారద AC DTS
వైజాగ్ : వెంకటేశ్వర AC DTS
వైజాగ్ : శ్రీ కన్య AC DTS మార్నింగ్‌షో
వైజాగ్ : CMR ఐనాక్స్ (10.10am, 2.15pm, 7.40pm, 10.50pm)
వైజాగ్ : వరుణ్ ఐనాక్స్ (10.10am, 4.30pm, 7.15pm, 10.00pm)
వైజాగ్ : చిత్రాలయ ఐనాక్స్ (10.15am, 1.00pm, 7.25pm, 10.10pm)
వైజాగ్ : ముక్తాస్ ఎ2 (10.15am, 1.15pm, 4.15pm, 10.20pm)
గాజువాక : శ్రీకన్య స్క్రీన్-2 AC DTS
గోపాలపట్నం : సౌజన్య AC DTS
పెద్దగంట్యాడ : అరుణ AC DTS
కూర్మన్నపాలెం : అన్నపూర్ణ AC DTS
రోజూ 2 ఆటలు
షీలానగర్ : STBL స్క్రీన్-2 AC DTS (OUT DOOR)
షీలానగర్ : STBL స్క్రీన్-3 AC DTS (OUT DOOR)
పెందుర్తి : నటరాజ్ స్క్రీన్-1 AC DTS
విజయనగరం : లీలామహల్ AC DTS
విజయనగరం : NCS ఐనాక్స్ (10.00am, 12.35pm, 7.50pm)
శ్రీకాకుళం : కిన్నెర కాంప్లెక్స్ AC DTS
అనకాపల్లి : వెంకటేశ్వర మూవీమార్ట్ AC DTS
నర్సీపట్నం : శ్రీకన్య కాంప్లెక్స్ AC DTS
అచ్యుతాపురం : STBL స్క్రీన్-2 AC DTS
బొబ్బిలి : వెంకట కృష్ణ AC DTS
పలాస : వెంకటేశ్వర AC DTS
రాజాం : అప్సర AC DTS
పార్వతీపురం : సౌందర్య AC DTS
చిట్టివలస : గణేష్ AC DTS
చోడవరం : సాయిలక్ష్మి AC DTS
పాయకరావుపేట : గౌతమ్ DTS
నరసన్నపేట : లక్ష్మి AC DTS
కొత్తవలస : రాజా AC DTS
చీపురుపల్లి : విష్ణు AC DTS
యలమంచిలి : తులసి AC DTS
సాలూరు : శ్రీ లక్ష్మి AC DTS
టెక్కలి : భవాని DTS
గజపతినగరం : వెంకటేశ్వర AC DTS
ఇచ్ఛాపురం : పూర్ణ AC DTS
నెల్లిమర్ల : సాయి సుభద్ర DTS
కొత్తూరు : ఉమాశంకర DTS
పొందూరు : ఎం.పి.బాలాజి AC DTS
వేములపూడి : వెంకటేశ్వర AC DTS
అడ్డురోడ్డు : లక్ష్మీనరసింహ AC DTS
కె.డి.పేట : స్వామి సత్యనారాయణ DTS
కొత్తకోట : రవిటాకీస్ DTS
సోంపేట : తిరుమల DTS
పైడిభీమవరం : వెంకటరమణ AC DTS
భోగాపురం : గోపాలకృష్ణ AC DTS
పూసపాటిరేగ : సాయికృష్ణ AC DTS
ఆమదాలవలస : శ్రీదేవి AC DTS
'రాజుగాడు' కథ దర్శకుడు మారుతి అందించాడు.



తప్పక చూడండి! మీరు నవ్వడం ఖాయం!!
' వినాయకా నీ మూర్తికే మా మొదటి ప్రణామం ' సాయిబాబా పాటను మీ థియేటర్‌లో చూపించాలనుకునేవారు మమ్ము సంప్రదించండి.
రాజుగాడు
RAMABRAHMAM SUNKARA SANJANA REDDY
KISHORE GARIKIPATI AJAY SUNKARA LAKSHMAN REDDY
GOPI SUNDAR B.RAJAASEKAR M.R.VARMA KRISHNA MAYA SAI DASAM
రిలీజ్ : శ్రీ శ్రీసాయిలక్ష్మీఫిలిమ్స్, వైజాగ్.

# అంబరాన్నంటిన మంత్రి మల్లాడి పుట్టిన రోజు వేడుకలు





యానాం : వాతావరణాన్ని లెక్కచేయకుండా వేలాది మంది అభిమానులు, నాయకుల సమక్షంలో పుదుచ్చేరి ఆరోగ్య, పర్యాటక, మత్స్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పుట్టిన రోజు వేడుకలు మంత్రిగా రెండు సంవత్సరములు పూర్తి చేసుకున్న సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం ఉదయం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో మల్లాడి అభిమాన సంఘం, బ్లాక్ కమిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సభకు అనకాపల్లి మాజీ ఎం.పీ. కొణతాల రామకృష్ణ హాజరై మంత్రి మల్లాడి జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి అధిక పనులకు లోక్‌సత్తా అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ, మాజీ ఐఎఎస్ అధికారి పి.ఎస్.ఎన్. మూర్తి, అంబేద్కర్ చిత్రనిర్మాత డాక్టర్ పద్మావతిలు శంకుస్థాన చేశారు. మల్లాడి వచ్చిన బహుమతులు, వాహనాలు, బంగారం అమ్మి, దాతల సహకారంతో వచ్చిన ధనాన్ని నిరుపేదలకు ఆర్థిక సహాయంగా అందజేశారు. మల్లాడి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. మల్లాడి పుట్టిన రోజున పురస్కరించుకని అభిమాన సంఘాలు, అగ్నికులక్షత్రియ సేవా సంఘాలు, ఏర్పాటు చేసిన 55 కేజీల భారీ కేక్‌ను కటింగ్ చేసి నాయకులు, అభిమానులు తినిపించారు. అలాగే భారీ గజమాలలతో, పుష్పగుచ్ఛాలతో మెమెంటోలతో, దుశ్శాలువలతో మంత్రి మల్లాడిని ఘనంగా సత్కరించారు.

ఈ సభనుద్దేశించి మాజీ ఎం.పీ. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ మంత్రి మల్లాడి విజయం వెనుక మూడు శక్తులు వున్నాయని (1) జన్మనిచ్చిన తల్లిదండ్రులు, (2) భార్య, (3) యానాం ప్రజలు. ధనం, మద్యం ప్రలోభాలకు లొంగకుండా తాము నమ్మిన వ్యక్తికే.. మంత్రి మల్లాడికే ఓటు వేయడానికి ముందుకు రావడం వారి ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు. ఇక్కడి ప్రజలకు శిరసువంచి పాదాభివందనం చేస్తునానన్నారు. ఈ విషయం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. యానాం అభివృద్ధికి మంత్రి మల్లాడి కంకణం కట్టుకున్నారని అన్నారు. యానాం అభివృద్ధికి పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి నిధులు ఇవ్వకుండా అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. అయినా కేరళ తరహాలో పర్యాటక అభివృద్ధిని యానాంలో కొనసాగించడం గొప్ప విషయమన్నారు. ఈ సభలో పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ మల్లాడి చేసిన సేవలు, విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలు లఘు చిత్రాల ద్వారా చూశామన్నారు. సేవలలో మల్లాడికి ఎవరూ సాటిరారన్నారు. ప్రజా సంక్షేమం కోసం 24 గంటలూ పని చేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. మల్లాడి పుట్టిన రోజు కాంగ్రెస్ అధిష్ఠానం శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలియజేశారన్నారు. అంబేద్కర్ చిత్ర నిర్మాత డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ జన సంక్షేమం కోసం పుట్టిన నాయకుడు మల్లాడి అన్నారు. నాకు సోదరుడుంటే మల్లాడిలాంటి వాడుండాలని అన్నారు. సమస్యలపై పోరాట పటిమ గల నాయకులు మల్లాడి అన్నారు. సభలో మాజీ ఐఎఎస్ అధికారి మూర్తి మాట్లాడుతూ 5సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం అంటే మూడుసార్లు పిహెచ్‌డీ పొందినట్లేనన్నారు. మల్లాడిది దేశ రాజకీయాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించినట్లని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభకు వెళ్లిన కేంద్ర మంత్రి మల్లాడి అన్నారు. పుదుచ్చేరి ఓటర్లు కుల మతాలకతీతంగా రానున్న సీఎం పదవికి ఎన్నుకోవడం ఖాయమన్నారు. చట్టసభలలో స్త్రీలకు రానున్న రోజుల్లో పదవులు చేపట్టాలని అన్నారు.



## ఎన్నికైన ప్రభుత్వాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం

లోక్‌సత్తా అధ్యక్షుడు డా .జయప్రకాష్ నారాయణ ప్రజలచేత ఎన్నికైన ప్రభుత్వం ఎన్నికకాని లెఫ్టినెంట్ గవర్నర్ అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని, అప్రజాస్వామికమని లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. బుధవారం జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో మంత్రి మల్లాడి పుట్టిన రోజు అతిధిగా హాజరయ్యారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకోసం పాటుపడుతున్న మంత్రి మల్లాడి అభినందనీయులని అన్నారు. ప్రజలకు సేవ ద్వారా ప్రజల మనస్సులను గెలుచుకున్న నాయకుడు మల్లాడి అని అన్నారు. ఐదుసార్లు శాసనససభ్యునిగా గెలుపొందడం ఆదర్శమని అన్నారు. యానాం ప్రజలకు ఉన్న స్పృహ దేశ ప్రజలకుండాలన్నారు.



# శీతల పానీయాల్లో నాణ్యత వుందా..... !?

**జనావాసాల మధ్య శీతల పానీయాల తయారి కేంద్రాలు ....  నాణ్యత లేని కూల్ డ్రింక్స్‌పై రూ 5 నుండి 10 వరకు వసులు చేస్తున్న వ్యాపారులు .....**

**విజిలెన్స్ వరుస దాడుల్లో బయట పడుతున్న వాస్తవాలు .......**



విశాఖపట్నం : ఇటివలే కంచరపాలెం గోకుల్ నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న వనజాక్షి కూల్ పాయింట్ పై దాడులు నిర్వహించిన విజిలెన్స్ అదికారులు సదరు కూల్ పాయింట్ లో తయారైన శీతల పనియాల్లో ప్రమాదకర రసాయనాలు కలుపుతున్నట్లు గుర్తించిన అదికారులు వనజాక్షి కూల్ పాయింట్ నిర్వహకుడు కే .ఈశ్వరావు పై కేసు నమోదు చేశారు . ఇంటువంటి శీతల పానీయాల తయారి కేంద్రాలుపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు దృష్టి సారించారు . ఆ దిశగా చర్యలు చేపట్టిన విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. పెందుర్తి జీవీఎంసీ 69వ వార్డు పరిది సాయి మాదవనగర్ వద్ద నిర్వహిస్తున్న కృప ఏజెన్సీస్‌పై బుదవారం ఉదయం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు దాడులు నిర్వహించారు. ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిఎస్పీ సి.ఎం నాయుడు వివరాలు వెల్లడించారు. కూల్ పాయింట్‌లో ఎటువంటి నాణ్యతలు పాటించకుండా కూల్ డ్రింక్స్ తయారు చేసి బయట మార్కెట్లో విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించమన్నారు కూల్ డ్రింక్స్ తయారిలో మంచినీరు వినియోగించాల్సి ఉన్న నేరుగా బోర్ నీటిని వినియోగించి అందులో ప్రజలకు హాని కలిగించే మ్యాంగో , గ్రేప్స్, సాల్ట్ ప్లేవర్స్ తో పాటుగా ఎసెన్స్, కూల్ డ్రింక్స్ ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు ప్రిజవేట్యు అనే రసాయనాలు కలిపి, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఏవిధమైన ఫిల్టరైజేషన్ నీరు వాడకుండా కలుషితమైన దోమలు ఈగలు వాలిన నీటిని వాడుతూ కూల్ డ్రింక్స్ విక్రయిస్తునట్లు గుర్తించమన్నారు . శీతల పానీయాలు తయారి కేంద్రం సేకరించిన శ్యాంపిల్స్‌ను హైదరబాద్ స్టేట్ పుడ్ ల్యాబ్ రేటరీ పంపించి నివేదిక అధారంగా చర్యలు చెపడతామన్నారు . ఈమేరకు కూల్ పాయింట్ నిర్వహకుడు పిల్లా శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు డిఎస్పి సి.ఎం నాయుడు తెలిపారు . ఈదాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్ .ఐ రమేష్ , జీవీఎంసీ ఆహార భద్రత అదికారులు వెంకట రత్నం , శ్రీ రాములు తదితరులు పాల్గున్నారు .

## కీలక వడ్డీరేట్లు పెరిగాయ్

ముంబయి: ఊహించిందే జరిగింది. కీలక వడ్డీరేట్లను పావు శాతం పెంచుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) పరపతి విధాన కమిటీ(ఎంపీసీ) సమావేశంలో నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండో ద్వైమాసిక పరపతి విధాన సమావేశం జూన్ 4 నుంచి మూడు రోజుల పాటు జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను నేడు వెల్లడించారు. కీలక వడ్డీరేట్లను పావుశాతం పెంచాలని ఎంపీసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీని ప్రకారం.. ప్రస్తుతం 6శాతంగా ఉన్న రెపో రేటు 6.25శాతానికి పెరిగింది. రివర్స్ రెపో రేటు 5.75శాతం నుంచి 6శాతానికి పెంచారు. ద్రవ్యోల్బణ భయాలు, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతుండటమే రేట్ల పెంపునకు కారణమని తెలుస్తోంది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




# జన్మంతా ప్రజల రుణం తీర్చుకుంటా : మంత్రి మల్లాడి



యానాం: సమాజంలో నేను చేస్తున్న సేవలకు, విజయాలకు తోడ్పాటు అందిస్తున్న ప్రజలకు జన్మంతా రుణం తీర్చుకుంటానని పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలు, మంత్రి సం॥ల వేడుకల సభ నుద్దేశించి మాట్లాడారు. నా పుట్టినరోజున పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి 2సం॥ల క్రితం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందం కలిగిందన్నారు. కాని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కిరణ్‌బేడి నియమించడం దురదృష్టకరమన్నారు. బీజేపీ ఢిల్లిలో సిఎం అభ్యర్థిగా ఎన్నికలలో వుండటం వల్ల ఘోరంగా ఓడిపోయిందన్నారు. దీనికి కిరణ్‌బేడి వైఖరిని ప్రజలు తిరస్కరించారన్నారు. యానాం పర్యటనకు వచ్చిన తరువాత ప్రజలకు వస్తున్న సంక్షేమ పథకాలను నిలిపివేసినందుకు, ప్రజలలో మార్పు తీసుకురావాలని, అవినీతిని పారద్రోలాలనే లక్ష్యంతో ఐఎఎస్ పదవి వదలి ప్రజలలోకి వచ్చిన డా.జయప్రకాష్ నారాయణ్ ప్రక్కన కూర్చోవాలని ఆశపుట్టిందన్నారు. స్వార్థం లేని రాజకీయ నాయకులను ప్రజలకు పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో తీసుకురావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ద్వారా జయప్రకాష్ నారాయణకు రాజ్యసభ సీటు ఇవ్వాలని సోనియాగాంధీ నన్ను కోరారన్నారు. 2015లో పుదుచ్చేరి నుండి రాజ్యసభకు వెళ్ళాలనే కోరిక నాకు నెరవేరలేదన్నారు. ప్రజలు నన్ను ఓడిస్తే రాజకీయాల నుండి వైదొలగుతానన్నారు. ఇసుక, మట్టి దోచుకుంటున్న ప్రజాప్రతినిధులకు ఏపీ ప్రభుత్వం ర్యాంకింగ్‌లు ఇస్తుందన్నారు. ఇటువంటి పాలన వుంటే ఓటుకు 3, 2వేలు చొప్పున ఇవ్వడానికి ఎన్ని కోట్లు ఖర్చు చేస్తాయని పార్టీలు ప్రశ్నిస్తున్నాయని ఆరోపించారు. యానాంలో నాపై పోటీ చేసిన వారు ఓటుకు రూ.2వేలు, మద్యం అనేక ప్రలోభాలకు గురిచేసినా మెజార్టీ ప్రజలు నన్ను గెలిపించారు. నాలుగు కోట్లతో ఏర్పాటు చేయనున్న స్మార్ట్ స్కూల్‌ను డా.జయప్రకాష్ నారాయణతో ప్రారంభించడానికి ఆ స్కూల్‌లో విద్యార్థులు ఆయన లాగే ఉన్నత చదువులకు ఎదగాలనే ఉద్దేశ్యమన్నారు. ఈ స్కూల్‌కు 60లక్షలు ఆర్థిక సహాయం చేస్తున్న శింగంశెట్టి హరిశంకర్ ద్వారా ఉన్నత కోర్సులలో విద్యార్థులు శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి ఏడాదికి ఇవ్వడానికి అంగీకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. 70రోజులలో కేంద్రం నుండి జిప్‌మెర్ నిర్మాణానికి 256కోట్లు మంజూరు చేయించారన్నారు. రానున్న 3 సం॥లలో మిగిలిన సమస్యలు పరిష్కరించి జన్మంతా ప్రజలు రుణం తీర్చుకుంటానన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

## శ్రీ స్వామివారి కళ్యాణ మండపంలో హుండీ ఆదాయం రూ.73,570/

అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి హుండీలు 4-6-2018వ తేదీన తెరచి లెక్కించారు.

అయితే శ్రీ స్వామివారి కళ్యాణ మండపంలో ఉన్న హుండీ తెరచి లెక్కించుటకు తగిన వెలుతురు లేక మరియు సరిపడు సమయము లేనందున సదరు హుండీ నందలి చిల్లర ఎక్కువగా ఉండుట వలన బుధవారం దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర, ఏసి ఈరంకి.జగన్నాధరావు, దేవస్థానం అధికారులు, సిబ్బంది సమక్షంలో హుండీలు తెరచి లెక్కించగా రూ.73,570/ ఆదాయం వచ్చింది.

## నిత్య అన్నదాన పధకానికి రూ.లక్ష విరాళము



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నంకి చెందిన దొడ్డి.చిన్నబాబు రూ.1,00,000/ విరాళమును ఈవో ఎమ్.జితేంద్రకు అందజేశారు.దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 7వ తేదీన అన్నదానం జరిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు పాల్గొన్నారు.

## రైతులకు ఉపయోగపడని ఆనకట్టలు ఎందుకు ప్రశ్నించిన దాడి వీరభద్రరావు

అనకాపల్లి : శారదానదిపై నిర్మిస్తున్న ఆనకట్టలు నిర్మాణంలో ఎమ్మార్వో, ఆర్డీవో జీవిఎంసీ అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, మాజీ ఎమ్మెల్సీ దాడి వీరభద్రరావు ధ్వజమెత్తారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో రైతులు, అఖిలపక్ష నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శారదానదిపై రైతులకు ఏమాత్రం ఉపయోగం లేని, ఆనకట్టలు నిర్మించడం రైతులు దురదృష్టమన్నారు. తగరం పూడి ఆనకట్ట నిర్మాణంలో అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, శారదానది జీవ నది కాదని, కేవలం నాలుగునెలలు మాత్రమే శారదా నది నీరు ప్రవహిస్తుందని, శారదా నది గుండా, ప్రధాన కాలువ ద్వారా నీరు రైతులకు అందుతుందని, అందుకు ఉపయోగ పడే ఆనకట్టలను నిర్మూలించడం ఎమ్మెల్యే అవివేకం అన్నారు. ఆయన అన్నారు. కేవలం ఎమ్మెల్యే కమీషన్లకు కక్కుర్తిపడి, గ్రోయిన్లు నిర్మిస్తున్నారని ఆయన దుయ్యపట్టారు. అభివృద్ధి కార్యక్రమాల పేరిట కమీషన్లకోసం, బరితెగించిన, ఎమ్మెల్యే అనకాపల్లి నియోజకవర్గానికి దొరకడం మనందరి దురదృష్టమన్నారు. ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి పనులు ఒక్క అనకాపల్లి ఎమ్మెల్యే చేస్తున్నట్లు గా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనకట్టల నిర్మాణంలో ఎంతో ఉపయోగం ఉంటుందో చంద్రబాబు నాయుడుకు ఏమి తెలుసు అని అధికార్లను తప్పుదోవ పట్టించి, గ్రోయిన్లు నిర్మిస్తే సహించేది లేదని అన్నారు. అలాగే, మూతపడిన, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆదునీకరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. సుగర్ ఫ్యాక్టరీ దుస్తితిపై గ్రామా గ్రామాన, రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తానన్నారు. ఎమ్మెల్యే సుగర్ ఫ్యాక్టరీనికి కమీషన్ కోసం అమ్ముకునేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్, రైతు సంఘం నాయకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్ పనులను సక్రమంగా పూర్తి చేయండి

### కమిషనర్ హరినారాయణన్



గాజువాక : గాజువాక ఆటోనగర్ సర్వీస్ రోడ్ పనులను సక్రమంగా పూర్తి చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. బుధ వారం గాజువాక జోన్-5 ఎన్.హెచ్-5 రహదారి సర్వీస్ రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షీలానగర్ వద్ద విద్యుత్ స్తంభాలను తొలగించాలని యస్.ఇ శివప్రసాద్ రాజును ఆదేశించారు.

అనంతరం వెంకటేశ్వర కాలనీ రోడ్ డ్రెయిన్లను పరిశీలించారు. వాటిని సత్వరం పూర్తి చేయాలని పేర్కొన్నారు.

పర్యటనలో యస్.ఇ శివప్రసాదరాజు, ఇ.ఇ నాగేశ్వరరావు, ఏడి (హెచ్) దామోదర్, ఇ.ఇ మోహర్‌బాబ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ స్థలం ఆక్రమణ కచేరి చావిడి కబ్జా



పెద్దాపురం : స్థానిక మెయిన్ రోడ్డులోగల పక్కా ప్రభుత్వ రెవెన్యూ స్థలంలో అకస్మాత్తుగా పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయబడి, రెవెన్యూ స్థలం ఆక్రమించబడిది.

ఈ హఠాత్పరిణామానికి ప్రట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పక్కా రెవెన్యూ అధీనంలో గల గ్రామ కచేరి చావిడి స్థలంలో పబ్లిక్ టాయిలెట్ ఆక్రమణ జరిగిన విషయం తెలిసింది.ఈ విషయమై తహశీల్దార్ వరహాలమ్మను వివరణ కోరగా, కచేరి చావిడిలో అసలు పబ్లిక్ టాయిలెట్ పెట్టిన ప్రవిషయం అసలుతనకు తెలియదని తెలిపారు. ఈ స్థలం విషయమై గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని, కాని తనకు ఏ విధమైన సమచారం లేదని తహశీల్దార్ వరహాలమ్మ వివరణ ఇచ్చారు.

ఇదే విషయమై కమిషనర్ శేషాద్రిని వివరణ కోరగా, రెవెన్యూ స్థలంలో పబ్లిక్ టాయిలెట్ మేమే పెట్టామని రెవెన్యూ స్థలం అయితే మాత్రం అంతా గవర్నమెంట్‌దే కదా దానిని వాడుకోవడంలో తప్పు లేదని తెలిపారు. పట్టణాలలో రోడ్లు వేస్తుంటే ఎవరినే అడిగి రోడ్డు వేస్తారా? అని వ్యగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది రెవెన్యూ స్థలం కదా రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలికదా అని ప్రశ్నించగా పుష్కరాలలో అనేక చోట్లు టాయిలెట్లు కడుతుంటారు.. అవి ఎవరినే అడిగి కడతారా? ప్రజల తక్షణ అవసరాలు తీర్చడానికి చేసిన పనులకు ప్రభుత్వ అనుమతితో పని లేదని గ్రామ కచేరి రెవెన్యూ స్థలంలో తాత్కాలికంగా పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయడం జరిగినదని మునిసిపల్ కమిషనర్ శేషాద్రి తెలిపారు.

బ్రిటిష్ కాలం నాటి ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయ భవనాలు నిర్మిస్తున్న నేపథ్యంలో అదే కాలం నాటి గ్రామ కచేరీ స్థలం కూడా స్వాధీనం చేసుకోవడానికి ఈ ప్రక్రియ ప్రారంభించారని అంటున్నారు.

పై అధికారుల అనుమతులు లేవు. ప్రభుత్వమీ ప్రభుత్వ స్థలం ఆక్రమణలపై పట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్ధులకు ఆర్టీసి తీపికబురు

### సంవత్సరానికి ఒకే సారి ఉచిత బస్‌పాస్‌లు

రావులపాలెం : 2018-19 విద్యా సంవత్సరానికి 12 సం॥ల లోపు విద్యార్ధులకు, 10 వ తరగతి విద్యార్ధులకు ఉచిత బస్ పాస్‌లు అందించనున్నట్లు ఆర్టీసి డిపో మేనేజరు టి. అజిత కుమారి తెలిపారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సంవత్సర ప్రారంభంలో విద్యార్ధులకు ఉచిత బస్ పాస్‌లు అందించేందుకు స్కూలు యాజమాన్యంచే ధృవీకరణకు స్టడీ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫోటో, 50/- లు రుసుము చెల్లించి పూర్తి విద్యా సంవత్సరానికి ఉచిత బస్‌పాస్‌లు పొందవచ్చని, అలాగే కళాశాలకు వెళ్ళే విద్యార్ధులకు 3 నెలలు, సంవత్సర కాలం బస్‌పాస్‌లు కొత్తగా ప్రవేశ పెట్టబడినవని, ఈ సదుపాయం వల్ల విద్యార్ధులు సంవత్సరానికి ఒకే సారి బస్‌పాస్‌లు తీసుకోవచ్చని, ఈ సదుపాయాన్ని కళాశాల విద్యార్ధులు వినియోగించుకోవాలన్నారు. ఇకపై నెల వారీ బస్‌పాస్‌లు రద్దు పరచినట్లు ఆమె తెలిపారు. ఈ విధానం వల్ల విద్యార్ధులకు అమూల్యమైన సమయం ఆదా అవడమే కాక, మచి తీపి కబురని ఆమె తెలపారు. ప్రతి విద్యార్ధి బస్‌పాస్ అప్లికేషన్లు ఆన్‌లైన్ బస్‌పాస్ కౌంటరు వద్ద తీసుకొని ఆయా కళాశాలలో పూర్తి చేసి ఈ నెల 10 నుండి ఆన్‌లైన్ కౌంటరులో ఇచ్చి బస్‌పాస్‌లు పొందవచ్చన్నారు.

## వ్యక్తిత్వ వికాసం కోసమే జెసిఐ

### జెసిఐ రాష్ట్ర అధ్యక్షులు జె.ఎస్.పి. వెంకట్ నారాయణ్ వేదాంతం




రావులపాలెం : సమాజంలో వ్యక్తిత్వ వికాసం కోసం పనిచేస్తున్న సంస్థ జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ అని జెసిఐ రాష్ట్ర అధ్యక్షులు జె.ఎస్.పి. వెంకట్ నారాయణ్ వేదాంతం (రాహుల్) అన్నారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జూనియర్ చాంబర్ ఇంటర్‌నేషనల్ (జెసిఐ) రాజమండ్రి శ్రీ మేధా జెసిఐ ఆధ్వర్యంలో జెసిఐ రావులపాలెం అనే కొత్త చాప్టర్ ప్రారంభించారు. జెసిఐ రాజమండ్రి శ్రీ మేధా అధ్యక్ష కార్యదర్శిలు సాయి సుధ, సంధ్యాజ్యోతిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జెసిఐ రాష్ట్ర అధ్యక్షులు జె.ఎస్.పి. వెంకట్ నారాయణ్ వేదాంతం (రాహుల్), జెఎఫ్ఎమ్ సిహెచ్ హేమ శంకర్‌లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జెసిఐ రావులపాలెం ఛార్టర్ ప్రెసిడెంట్‌గా జెసి సుధాకరరెడ్డి, ముఖ్య సలహాదారుగా ఛాంబర్ అధ్యక్షులు జెసి కర్రి సుబ్బారెడ్డిలను నియమించారు. సభ్యులుగా జెసి కె. సుధాకరరెడ్డి, జెసి అల్లం వర ప్రసాద్, జెసి జి. కొండయ్య, జెసి ఎన్.వి.ఆర్.కె. రెడ్డి, జెసి రాణి రమేష్, జెసి కె. పవన్ మణికంఠ, జెసి కె.ఎస్. భాస్కరరెడ్డి, జెసి యర్రంశెట్టి రాంబాబు, జెసి సిహెచ్ జ్యోతిబాబు, జెసి గొలుగూరి నాగ వెంకటరెడ్డి, జెసి పి.ఎస్. వీరేంద్రరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులుగా ఎంపికైన సుధాకరరెడ్డి, సుబ్బారెడ్డి, సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు రాహుల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శ్రేయస్సు కోసం, వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతున్న ఏకైన సంస్థ జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ అని అన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు సంస్థ పేరు ప్రతిష్టలు పెంచి సమాజంలో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## జిల్లాలో వైసిపి నేత జగన్ పాదయాత్ర విజయవంతం చేద్దాం

### ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం : వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి చేస్తున్న పాదయాత్రను జిల్లాలో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి. వైఎస్సార్సీపి అధినేత జగన్మోహనరెడ్డి చేస్తున్న ప్రజా సంకల్ప యాత్ర కొత్తపేట నియోజక వర్గంలో అడుగుపెడుతున్న సందర్భముగా మండల కన్వీనర్ దొమ్మేటి అర్జునరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో నియోజక వర్గంలోని ప్రతి వైసిపి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమావేశంలో కార్యకర్తలు, నాయకుల నుండి సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జిల్లా పరిషత్ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, జక్కంపూడి గణేష్, కర్రి నాగిరెడ్డి, గొలుగూరి మునిరెడ్డి, అప్పారి విజయకుమార్, ఎమ్‌పిటిసి కొండేపూడి రామకృష్ణ, కప్పల నాగేశ్వరరావు, కోనాల రాజు, పడాల పరమేశ్వరరెడ్డి, మేడపాటి చంద్ర సుబ్బారెడ్డి, గ్రామ పార్టీ ప్రెసిడెంట్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ ప్రకటన వాస్తవంకాదు : డిఈఓ అబ్రహం

కాకినాడ : పాఠశాల విద్యాశాఖలో మద్యాహ్న భోజన పధకంలో కాంట్రాక్టు పద్దతిలో పని చేయుటకు వివిధ స్థాయిల ఉద్యోగ నియామకం కొరకు ఎటువంటి ప్రకటన ఇచ్చియుండలేదని జిల్లా విద్యాశాఖాధికిరా ఎస్. అబ్రహం తెలిపారు.ప్రకటన ఇచ్చినట్లుగా హల్ చల్ చేస్తున్న వార్తలలో వాస్తవంలేదన్నారు.ఇటువంటి ప్రకటనలు చూసి జిల్లా వాసులు మోసపోవద్దని సూచించారు.

## పసిడి నవ్వుల కిరణం సంస్కృత కళాశాల

- పీటీసీ ప్రిన్సిపల్ కాకుమాను రాజశిఖామణి

విజయనగరం : పలుకుల తల్లి పసిడి నవ్వుల కిరణం మన సంస్కృత కళాశాల అని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ కాకుమాను రాజశిఖామణి అన్నారు. మహారాజా సంస్కృత కళాశాల, తెలుగు భాషా పరిరక్షణ సమితి 10 రోజులు పాటు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సాహితీ సరస్వతి సిగనలంకరించిన దివ్య సాహితీ పారిజాతం మన సంస్కృత కళాశాల అని, గురజాడ, ఆదిభట్ల, దేవులపల్లి వంటి మహనీయుల పాదధూళితో పవిత్రతను సంతరించుకుందని అన్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకున్నట్లేనని అన్నారు. కళాశాల ప్రాచార్యులు డాక్టర్ స్వప్నహైందవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానవక్తగా బ్రహ్మశ్రీ భాస్కరభట్ల శ్రీరామమూర్తి వ్యవహరించారు.

## నవ నిర్మాణ దీక్షలో మంత్రి యనమల



అన్నవరం/తొండంగి........తూ.గో.జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం ఎ.కొత్తపల్లి గ్రామంలో నవనిర్మాణ దీక్ష ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు,యనమల కృష్ణుడు గారు,జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా గారు, మండల టీడీపీ అధ్యక్షులు యడ్ల బేతాళు డు(రాజా) తదితర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ సురభి డ్రామా కంపెనీని మించి పోయింది : ఎంపీ తోట నరసింహం



కాకినాడ : వైఎస్సార్ సీపీ కేంద్రంతో కలసి ఆడుతున్న నాటకం సురభి డ్రామా కంపెనీని మించిపోయిందని కాకినాడ పార్లమెంటు సభ్యుడు తోట నరసింహం అన్నారు.బుధవారం కాకినాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటకాల కంపెనీలకన్నిటికంటే సురభి నాటక కంపెనీ పేరెన్నుకగన్నదని రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ఆడుతున్న నాటకాలు సురభిడ్రామా కంపెనీని మించి పోయిందన్నారు.రాష్ట్ర ప్రజలను వైఎస్సార్ సీపీ మోసం చేస్తుందన్నారు.ముఖ్యంగా పార్లమెంటులో రెండు సభలుంటాయని ఒకటి లోక్ సభ,రెండు రాజ్యసభ అని అన్నారు. కానీ లోక్ సభ సభ్యులు మాత్రమే రాజీనాయా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.అంతే కాకుండా ఇప్పటికి రాష్ట్రంలో ఎన్నికలు జరిగి నాలుగు సంవత్సరాలు పూర్తి అయ్యిందని మరో సంవత్సరంలో ఎన్నికలు దగ్గరలో ఉన్న సమయాన్ని చూసుకొని వైఎస్సార్ సీపీ రాజీనామా చేసిందన్నారు. ఇప్పుడు రాజీనామా చేసినా రాష్ట్రంలో ఎన్నికలు పెట్టడం కుదరదన్న ఎత్తుగడతో సంవత్సరకాలం ఉండగా రాజీనామాలు చేసి ప్రజలను మభ్యపెట్టాలనే ఉద్దేశంలో వైకాపా పార్టీ ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రజలకు రాష్ట్రంలో ఏమి జరుగుతుందో నిత్యం గమనిస్తూనే ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం మిత్రపక్షంతో విభేధాలు ఏర్పరచుకొన్న ఏకైకపార్టీ తెదేపాయే అన్నారు.అంతే కాకుండా మిత్రపక్షంతో విభేదం ఏర్పరుచుకున్న మరుసటి రోజునుంచే పార్లమెంటులో స్పీకరుకు అవిశ్వాస తీర్మానం పెట్టాలనినిర్ణయించి ఫ్లోర్ లీడరుగా తానే నోటీసులు ఇవ్వడం జరిగిందని ఎంపీ అన్నారు.

ఈ నోటీసులును ఆమోదించవలసి వస్తుందని వరుసగా 14 రోజులు సభను వాయిదా వేసుకొంటూ విలువైన సమయాన్ని కేంద్రం కాలయాపన చేసిందన్నారు. అటువంటి నికృష్టమైన కేంద్ర ప్రభుత్వంతో ఏపీ ప్రతిపక్షనేత జగన్ కలసి ఒక హైడ్రామా కంపెనీని ప్రారంభించి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకోసం తమ నాయకుడు చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.

## ఏ రాష్ట్రానికి ఇవ్వనంత సహకారం ఏపీకి అందించాం

### బీజేపీ సీనియర్ నేత పి.వి.చలపతిరావు



విశాఖపట్నం: గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, విభజన చట్టంలో పొందుపరిచిన అనేక అంశాలను ఎన్‌డీఏ ప్రభుత్వం అమలు చేసిందని, దేశంలో ఏ రాష్ట్రానికి ఇవ్వనంత ప్రాధాన్యత ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని బీజేపీ సీనియర్ నాయకులు చలపతిరావు బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు అందజేసిందన్నారు. వైద్యరంగంలో విశాఖలో సీజీహెచ్‌ఎస్ వెల్నెస్ సెంటర్, వైద్య పరికరాల తయారీ పార్క్, రూ.500కోట్లతో 500 పడకల సూపర్ స్పెషాల్టీ ఇఎస్ఐ హాస్పిటల్, విశాఖ గవర్నమెంట్ హాస్పిటల్ ఫర్ మెంటల్ కేర్ ఏర్పాటు చేసిన ఘనత బీజీపీ ప్రభుత్వానిదేనన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వీలుగా విశాఖపట్నం రిఫైనరీ అభివృద్ధి రూ.20,928 కోట్ల ఆదునీకరణ ప్రాజెక్టుకు అందజేయడం జరిగిందన్నారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ మంజూరు చేశామన్నారు. సబ్బవరం-షీలానగర్ వరకు 12.7 కిలోమీటర్లు పోర్టు కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం, రూ.80కోట్లతో పోర్టు రోడ్‌ను నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేయనున్నామన్నారు. 213.71 కోట్లతో వాగన్ ఓవర్ హోలింగ్ వర్క్‌షాప్, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్క్ విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విశాఖ నగరాన్ని తొలివిడతలోనే 'స్మార్ట్‌సిటీ'గా ప్రకటించి అభివృద్ధి చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. త్వరలోనే రైల్వేజోన్, గిరిజన విశ్వవిద్యాలయం రానున్నాయన్నారు. ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారని, రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కృషి చేస్తుందో? రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందో ప్రజలు గ్రహించారన్నారు. ఇప్పటికైనా ఆరోపణలు చేస్తున్నవారు కాస్త ఆలోచన చేయాలని లేదంటే ఓటమి తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నగర అధ్యక్షులు పి.నాగేంద్ర, కుసుమకుమారి, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.